Published from Vijayawada
RNI NO:APTEL/2011/41440

# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు
Prajabhoomi Telugu Daily
www.prajabhoomi.com



శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి ఆలయంలో పుష్పయాగం

విజయవాడ Vijayawada | సంపుటి:14 | సంచిక:64 | ఆదివారం | జులై 13, 2025 | ఎడిటర్:రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి | పేజీలు :8 | వెల:రూ 3/-
Vol.No.14 | Issue No.64 | Sunday | 13 July 2025 | Editor: Ankireddypalle Ramamohan Reddy | Pages 8 | Rs 3\-
published from Vijayawada,Kakinada, Ananthapuramu, Kadapa, Eluru Circulated at AndhraPradesh & Telangana

# ఓ స్వరమా...ఏమిటే నీ అసలు రూపం...!



జన్మనిచ్చిన తండ్రి స్వరాలు నేర్పాడన్నావ్...
సంసారాలు తీయమని తల్లి
నేర్పుతుందా...నేర్పిందా..
నేను ఒంటరిని అని ఇంకెన్ని తుంటరి
పనులు చేస్తావ్...
నీ తల్లి ప్రోత్సాహకంతో ఇంకెన్ని తల్లులకు
తలంపులు తెస్తావ్...
నీ కడుపు కోసం ఇంకెంత మంది తల్లులకు
కడుపుకోత విధిస్తావ్...
పాటే నాప్రాణం.. నా ప్రపంచం మంటూ
తిరుగుతావ్..
పాటల ముసుగులో ఇంకెన్ని ప్రాణాలు
తీయాలని చూస్తావ్..
నేనొక గాన గంధర్వునిని గావు కేకలు
వేస్తూ...
ఇంకెన్ని గొంతులు కొస్తావే ..
నీ గుణం తెలియక ఒకడు గాలిలో
కలిశాడు...
ఇంకొకడు గాలిలో కలవబోయాడు...
రాజుగారి పాలెం లో రాగాలు పలికిం
చావ్..
వాటికి అతగాడు పులకించి పోయాడు...
ఆ పులికింత గిలిగింతలు పెడుతుంటె ...
నీ పాటల వెనుక ఉన్న లోపం తెలియక
పాపిలా అవుతుంటే..
ఉప్పలపాడులో ఊరించావ్...
గుణదలలో గుడిసేటి పనుల్లో గాఢంగా
ఉన్నావ్...
నీ గానమే నా గాన మన్నావ్... గాడిలోకి
దింపావ్..
చివరికి గొయ్యిలో పూడ్చే
పని చేశావ్...
ఆత్మ కథల పేరుతో అందరి
కథలు రాసావ్...
చివరికి నీ కుటుంబ కథ
ఇంత రోతని
తెలియజేస్తుంటే...
రాగాలకు కూడా రోత
పుట్టిస్తున్నావ్ గా
ఓ రసజ్ఞురాలా..
తాళం తెలియక పోయినా
ఎన్ని తాళి బొట్లయిన తలకు
తగిలించుకునేందుకు ...
ఓ తాళమా ఈ తాళిబొట్లకు
తందానా అనకే..
ఓ తల్లులరా ఇలాంటి తల్లికి
తగిన గుణపాఠం చెప్పలేరా..
ఓ కలికాలమ ఏమిటే ఈ కానీ కాలం...
ఓ అమ్మ ..ఈ యమ్మ ఇంకెందరిని
అమాయకులిని చేస్తోందో...

పూర్తి వివరాలు వచ్చే సంచికలో..



## దక్షిణాది రాష్ట్రాలు బలోపేతం కాకుండా 'వికసిత్ భారత్' సాధ్యం కాదు - అమిత్ షా

న్యూఢిల్లీ: దక్షిణాది రాష్ట్రాలు బలోపేతం కాకుండా 'వికసిత్ భారత్' సాధ్యం కాదు అని కేంద్ర హోంమంత్రి అమిత్ షా అన్నారు. శనివారం కేరళలో బీజేపీ రాష్ట్ర కమిటీ కార్యాలయాన్ని, మొరార్జీ భవన్‌ను ప్రారంభించిన ఆయన, అక్కడి అధికార, ప్రతిపక్ష పార్టీలపై విమర్శల వర్షం కురిపించారు. సీపీఎం నేతృత్వంలోని ఎల్‌డీఎఫ్, ప్రతిపక్ష కాంగ్రెస్ నేతృత్వంలోని యూడీఎఫ్‌లు రాష్ట్రంలో అవినీతిని సృష్టించాయని, బుజ్జగింపు రాజకీయాలను అనుసరిస్తున్నాయని దుయ్యబట్టారు. ఈ రెండు పార్టీలు కేరళను 'పాపులర్ ఫ్రంట్ ఆఫ్ ఇండియా' (పీఎఫ్‌ఐ) లాంటి దేశ వ్యతిరేక శక్తులకు సురక్షితమైన స్వర్గధామంగా మార్చాయని ఆరోపించారు.

బీజేపీతోనే అభివృద్ధి

పుత్తారికండం మైదానంలో జరిగిన వార్డు స్థాయి నాయకుల సమావేశంలో, పార్టీ కార్యకర్తలు, మద్దతుదారులతో బీజేపీ పెద్ద సమావేశాన్ని నిర్వహించింది. అందులో పాల్గొన్న అమిత్ షా పార్టీ కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ, "బీజేపీ నేతృత్వంలోని ఎన్‌డీఏ మాత్రమే కేరళ రాష్ట్రాన్ని అభివృద్ధిలోకి తీసుకురాగలదు.

మిగతా 2లో

## 15, 16వ తేదీల్లో సీఎం చంద్రబాబు ఢిల్లీ పర్యటన

**అమిత్ షా సహా పలువురు కేంద్ర మంత్రులతో భేటీకానున్న ముఖ్యమంత్రి**
**రాష్ట్ర ప్రాజెక్టులు, నిధులపై వారితో చర్చించనున్న సీఎం**
**మాజీ ప్రధాని పీవీ సంస్మరణ సభ, సీఐఐ బిజినెస్ మీట్ లో పాల్గొననున్న సీఎం**



ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:- ముఖ్యమంత్రి చంద్రబాబు రెండు రోజుల పాటు ఢిల్లీలో పర్యటించనున్నారు. ఈ నెల 15,16వ తేదీల్లో దేశ రాజధాని ఢిల్లీలో పలువురు కేంద్ర మంత్రులతో భేటీ సహా వేర్వేరు కార్యక్రమాలకు ముఖ్యమంత్రి హాజరుకానున్నారు. రాష్ట్రంలో చేపడుతోన్న వివిధ ప్రాజెక్టులు, కేంద్ర గ్రాంట్లపై సీఎం వారితో చర్చించనున్నారు. కేంద్ర హోం మంత్రి అమిత్ షా, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, మంత్రులు అశ్వినీ వైష్ణవ్, సీఆర్ పాటిల్, మన్సుఖ్ మాండవీయ, నీతి ఆయోగ్ సభ్యుడు వీకే సారస్వత్ తదితరులతో సీఎం తన ఢిల్లీ పర్యటనలో భేటీ కానున్నారు. రాష్ట్రంలో చేపట్టిన ప్రాజెక్టులు, వాటికి అవసరమైన నిధులు, పోలవరం- బనకచర్ల అనుసంధాన ప్రాజెక్టు సహా వేర్వేరు అంశాలపై సీఎం కేంద్ర మంత్రులతో చర్చించనున్నారు. అలాగే గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులకు సంబంధించిన పనుల గురించి కూడా ఆయా మంత్రిత్వ శాఖతో సీఎం చర్చలు జరుపనున్నారు. 15వ తేదీ ఉదయం అమరావతి నుంచి ఢిల్లీ వెళ్లనున్న ముఖ్యమంత్రి చంద్రబాబు మధ్యాహ్నం కేంద్ర హోంమంత్రి అమిత్ షాతో భేటీ కానున్నారు. అదే రోజు కేంద్ర ఐటీ శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్, నీతి ఆయోగ్ సభ్యుడు వీకే సారస్వత్, ఢిల్లీ మెట్రో రైల్ ఎండీలతోనూ ముఖ్యమంత్రి చంద్రబాబు సమావేశం కానున్నారు. సాయంత్రం 4.30 గంటలకు ప్రైమ్ మినిస్టర్స్ మ్యూజియం లైబ్రరీలో జరుగనున్న మాజీ ప్రధాని పీవీ నరసింహారావు సంస్మరణ కార్యక్రమంలో పాల్గొని సీఎం ప్రసంగించనున్నారు.16వ తేదీన కేంద్ర కార్మిక ఉపాధి కల్పనా మంత్రి మన్సుఖ్ మాండవీయతో ముఖ్యమంత్రి సమావేశం కానున్నారు. అనంతరం నార్త్ బ్లాక్ లో కేంద్ర జల శక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్, ఆర్థిక శాఖామంత్రి నిర్మలా సీతారామన్ తో ముఖ్యమంత్రి ప్రత్యేకంగా భేటీ కానున్నారు. సాయంత్రం భారత పరిశ్రమల సమాఖ్య నిర్వహించే బిజినెస్ కాన్ఫరెన్సుకు ముఖ్యమంత్రి హాజరవుతారు. 17వ తేదీ ఉదయం 9.30 గంటలకు ముఖ్యమంత్రి చంద్రబాబు ఢిల్లీ నుంచి అమరావతి బయలుదేరుతారు.



## 599 మంది వేద పండితులకు రూ.3 వేలు నిరుద్యోగ భృతి: మంత్రి ఆనం

ప్రజాభూమిప్రతినిధి,తిరుమల

తిరుమల తిరుపతి దేవస్థానం సహకారంతో రాష్ట్రంలోని దేవాలయాల సమస్యల పరిష్కారానికి దేవాదాయ శాఖ ప్రణాళికలు రూపొందిస్తోంది. టీటీడీ నుంచి కామన్ గుడ్ ఫండ్ నిధులు సేకరించి ప్రధాన ఆలయాల అభివృద్ధి, భక్తుల మౌలిక వసతుల కల్పించాలని ఆ శాఖ నిర్ణయించింది. మరోవైపు గుడుల ప్రక్షాళన తిరుమల నుంచే ప్రారంభం కావాలన్న సీఎం చంద్రబాబు ఆదేశాలకు అనుగుణంగా చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా ఏపీలో పునర్ నిర్మాణంలో ఉన్న ఆలయాలకు టీటీడీ శ్రీవాణి ట్రస్టు నిధుల వినియోగించే అంశాన్ని పరిశీలించనున్నారు. ఈ మేరకు తిరుమ లలో జరిగిన టీటీడీ, దేవాదాయ శాఖ తొలి సమన్వయ సమావేశంలో పలు అంశాలపై చర్చించారు.

మిగతా 2లో

## ఏపీలో 5 నగరాలకు కేంద్రం 'స్వచ్ఛ సర్వేక్షణ్' అవార్డులు... విశాఖకు 'మినిస్టీరియల్' అవార్డు

ఈ ఏడాది స్వచ్ఛ సర్వేక్షణ్ అవార్డులు ప్రకటించిన కేంద్రం
విశాఖ, గుంటూరు, విజయవాడ, తిరుపతి, రాజమండ్రి నగరాలకు అవార్డులు




పరిశుభ్రత అంశంలో అవార్డులు

2

## మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ దిశగా భారత్ వేగంగా అడుగులు

**-ప్రభుత్వ, ప్రైవేట్ రంగాల్లో ఉద్యోగాల కల్పనపై దృష్టి**
**-తయారీ రంగానికి పెద్ద పీట**
**-ఎలక్ట్రానిక్స్, మొబైల్ ఫోన్స్, రక్షణ రంగ ఉత్పత్తుల తయారీలో దేశం ముందంజ**
**- ప్రధాని మోదీ వెల్లడి**



న్యూఢిల్లీ: ప్రపంచంలో మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించేందుకు భారత్ వేగంగా అడుగులు వేస్తోందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. బీజేపీ అధికారంలోకి వచ్చిన గత 11 ఏళ్లలో ప్రతి రంగంలోనూ దేశం పురోగతి సాధించిందని పేర్కొన్నారు.రోజ్‌గార్ మేళ 16వ ఎడిషన్‌లో మాట్లాడిన ప్రధాని మోదీ, భారతదేశానికి ఉన్న గొప్ప బలాల్లో తయారీ రంగం ఒకటని అన్నారు. తమ ప్రభుత్వం ప్రైవేట్ రంగంలో ఉపాధి పెంచడానికి చర్యలు చేపడుతోందని వెల్లడించారు.

తయారీ రంగానికి మద్దతు

తమ ప్రభుత్వం తయారీ రంగాన్ని ప్రోత్సహిస్తోందని ప్రధాని మోదీ పేర్కొన్నారు.

మిగతా 2లో

ప్రజాభూమి

## 20 మందిని కస్టడీలోకి తీసుకున్నారు.. కోర్టులో ప్రవేశపెట్టలేదు: జగన్

ప్రజాభూమిప్రతినిధి,తాడేపల్లి:-

కూటమి ప్రభుత్వంపై వైసీపీ అధినేత జగన్ మరోసారి తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. ఎక్స్ వేదికగా ఆయన స్పందిస్తూ... ప్రభుత్వాన్ని ప్రశ్నించే గొంతుకలను పోలీసు వ్యవస్థను అడ్డు పెట్టుకుని నులిమేస్తున్నారని మండిపడ్డారు. రాష్ట్రంలో ప్రజాస్వామికమైన ప్రాథమిక హక్కులకు భంగం కలుగుతోందని అన్నారు. చంద్రబాబు నిరంకుశ పాలనలో ప్రజల హక్కులు అణచివేయబడుతున్నాయని దుయ్యబట్టారు. చట్టానికి లోబడి నిరసనలు తెలిపినా అక్రమ కేసులు ఎదుర్కోవాల్సి వస్తోందని జగన్ మండిపడ్డారు. "గుంటూరు మిర్చియార్డులో రైతుల పరామర్శకు వెళ్లినప్పుడు ఒక కేసు పెట్టారు. రామగిరిలో లింగమయ్య కుటుంబాన్ని పరామర్శించేందుకు వెళ్లినప్పుడు తోపుదుర్తి ప్రకాశ్ రెడ్డిపై కేసు పెట్టారు. పొదిలిలో పొగాకు రైతులను పరామర్శించేందుకు వెళితే మూడు కేసులు పెట్టి 15 మందిని అరెస్ట్ చేశారు. పల్నాడులో పోలీసు వేధింపులకు తట్టుకోలేక ఆత్మహత్య చేసుకున్న నాగమల్లేశ్వరరావు కుటుంబాన్ని పరామర్శించేందుకు వెళితే ఐదు కేసులు నమోదు చేశారు. 131 మందికి నోటీసులు జారీ చేశారు. సినిమా పోస్టర్ ప్రదర్శించిన యువకుడిని జైల్లో పెట్టారు" అని ఆగ్రహం వ్యక్తం చేశారు. బంగారుపాళ్యంలో మామిడి రైతులను పరామర్శించడానికి వెళితే ఐదు కేసులు పెట్టి 20 మందిని కస్టడీలోకి తీసుకున్నారని జగన్ మండిపడ్డారు. వారిని అరెస్ట్ చేసినట్టు చూపించలేదని, కోర్టులో హాజరుపరచలేదని అన్నారు. తన ప్రతి పర్యటనలో అక్రమ కేసులు పెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. చెక్ పోస్టులు ఏర్పాటు చేసి రైతులను రానీయకుండా చేస్తున్నారని మండిపడ్డారు. ఇందుకోసం పోలీసు వ్యవస్థను వాడుకోవడం సరికాదని అన్నారు.

# సంపాదకీయం

## బాబు పాలనను అలా పోల్చిన జగన్!



ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలోని టీడీపీ కూటమి పాలన మీద వైసీపీ అధినేత జగన్ నిప్పులు చెరిగారు. ఎక్స్ వేదికగా ఆయన బాబు మీద ఒక స్థాయిలో ఫైర్ అయ్యారు. ఈ మేరకు ఆయన ఒక సుదీర్ఘమైన ట్వీట్ ని కూడా పోస్ట్ చేశారు. ఏపీలో ప్రజాస్వామ్యం లేదని బాబు రాష్ట్ర యంత్రాంగం అండతో ప్రజాస్వామ్య శక్తులను అణచివేయడం చేస్తున్నారని జగన్ నిందించారు. దానికి ఆయన ఒక అర్థ్యదు ఉదాహరణలను చూపించారు. తాను ఎపుడు పర్యటనలకు వెళ్ళినా వివాదాలు రాజేయడం ఆయన గుర్తు చేశారు పైగా పోలీసులను అడ్డు పెట్టుకుని ఇదంతా చేస్తున్నారు అని ఆయన ఆరోపించారు. ప్రజాస్వామ్యంలో విపక్షం ప్రజల వద్దకు వెళ్ళడం హక్కుగా ఆయన చెప్పారు. ఆ స్వేచ్ఛ ఉండాల్సిన చోట బాబు మాత్రం దానిని లేకుండా చేస్తున్నారు అని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ వ్యవస్థలను ఉపయోగించుకుని తన ప్రభుత్వం మీద ఎవరూ వ్యతిరేకంగా మాట్లాడకూడదన్నట్లుగా బాబు వ్యవహరిస్తున్నారు అని జగన్ అన్నారు. నిజానికి ప్రశ్నించేదుకు, నిరసన తెలిపేందుకు అలాగే తమ అభిప్రాయాలను చెప్పుకునేందుకు ఒక చోట సమావేశమయ్యేదుకు ప్రతీ ఒక్కరికీ హక్కు ప్రజాస్వామ్యం లో ఉందని ఆయన అన్నారు. అలా అలా ప్రతీ పౌరుడూ తన భావాలను వ్యక్తం చేయడానికి అవకాశం ప్రజాస్వామ్యం ఇచ్చిందని జగన్ అన్నారు.

కానీ ఏపీలో మాత్రం చంద్రబాబు నాయకత్వంలోని ప్రభుత్వం నియంతృత్వ పోకడలనే అమలు చేస్తోందని జగన్ అన్నారు. బాబు పాలన యావత్తు నియంత పోకడలతో సాగుతోందని ఆయన అభివర్ణించారు.బాబు నాయకత్వంలోని నిరంకుశ పాలన అనే భారీ బరువు కింద ప్రజాస్వామ్యం నిర్దాక్షిణ్యంగా నలిగిపోతోందని జగన్ తన ట్వీట్ లో స్పష్టం చేశారు. ఈ క్రమంలో పోలీసుల అధికారాన్ని దుర్వినియోగం చేయడం స్పష్టంగా కనిపిస్తోంది అని ఆయన అన్నారు.

రాష్ట్రంలో చట్టబద్ధమైన ఆందోళనలను నిర్వహించుకునే అవకాశం లేకుండా పోయిందని ఆయన అన్నారు. ప్రతిపక్షాన్ని పట్టుకుని అణచివేతకు గురి చేస్తున్నారని అడుగడుగునా వేధింపులు ఎదురవుతున్నాయని జగన్ అన్నారు. అంతే కాదు కల్పితమైన కేసులను చట్టపరమైన కేసులుగా ముందుకు తెస్తున్నారని అన్నారు ఇదంతా ఉద్దేశ్య పూర్వకంగా ప్రజాస్వామ్య స్వేచ్ఛపై జరుగుతున్న అతి పెద్ద దాడిగా ఆయన పేర్కొన్నారు.

దానికి ఆయన కొన్ని ఉదాహరణలు ఉముందుంచారు. తాను ఈ ఏడాది ఫిబ్రవరి 19న గుంటూరు జిల్లాలోని మిర్చి యార్డుకు వెళ్ళాను అని అక్కడ మిర్చీ రైతుల కష్టాలను తెలుసుకోవడానికి వెళ్తే తన మీద ఒక కేసు పెట్టారని అన్నారు. అలాగే ఈ ఏడాది ఏప్రిల్ 8న రామగిరిలో టిడిపి అనుచరులు దారుణంగా వైసీపీ నాయకుడు బీసీ వర్గానికి చెందిన నాయకుడు కురుబ లింగమయ్య ని హత్య చేశారని, తాను ఆ కుటుంబాన్ని ఓదార్చడానికి నేను రాప్తాడు నియోజకవర్గానికి వెళ్తే రాప్తాడు నియోజకవర్గ వైసీపీ ఇంచార్జి తోపదుర్తి ప్రకాష్ రెడ్డిపై కూడా ఒక కేసు నమోదు చేశారు అని జగన్ గుర్తు చేశారు. అదే విధంగా జూన్ 11న తాను ప్రకాశం జిల్లా పొదిలి పర్యటనకు వెళ్ళి అక్కడ రైతులను పరామర్శిస్తే ఏకంగా మూడి కేసులు పెట్టి పదిహేను మంది రైతులను జైలులో పెట్టారని జగన్ ఆరోపించారు. అలాగే మరో నలుగురిని ఇదే సంఘటనలో మందిని అరెస్టు చేశారని అయితే న్యాయస్థానాలు వారు రిమాండ్ నిరాకరించారని జగన్ అన్నారు. ఈ విషయంలో కోర్టులకు ధన్యవాదాలు అని ఆయన చెప్పారు. ఇక జూన్ 18న తాను సత్తెనపల్లి పర్యటన చేసి పోలీసుల వైఖరి వల్ల ఆత్మహత్య చేసుకున్న కుటుంబాన్ని ఓదార్చానని ఆ సమయంలో కూడా అయిదు కేసులు నమోదు చేసి 131 మందికి నోటీసులు జారీ చేశారని జగన్ అన్నరు. ఇక తాజాగా ఈ నెల 9న తాను బంగారుపాళ్యం మామిడి రైతులకు మద్దతుగా అక్కడ పర్యటనకు వెళ్తే మరో ఐదు కేసులు నమోదు స్థానికంగా ఉన్న వారి మీద పెట్టారని జగన్ వివరించారు. ఇలా ఈ కేసులో ప్రస్తుతం 20 మందికి పైగా పోలీసు కస్టడీలో ఉన్నారని ఆయన చెప్పారు. అయినప్పటికీ గత రెండు రోజులుగా వారిని అధికారికంగా అరెస్టు చేసినట్లు చూపలేదని కోర్టు ముందు సైతం హాజరుపరచలేదన్ జగన్ ఆరోపించారు. ఇలా ఈ అయిదు సంఘటనలలో కేసులు పెట్టడం అరెస్టులు చేయడం ద్వారా విపక్షాన్ని నోరు నొక్కే ప్రయత్నం చేస్తున్నారని జగన్ అన్నరు. ఇది చాలా స్పష్టంగా కనిపిస్తోంది అని ఆయన అన్నారు. స్వేచ్ఛ మీద దాడులు ఏకపక్షంగా జరుగుతున్నా తాము ఎదుర్కొంటామని ఆయన చెప్పారు తాను ఎక్కడా తగ్గేది లేదని జగన్ ట్వీట్ లో పేర్కొనడం విశేషం.<

ఇలా ఎటు చూసినా నిర్బంధాలు అనేక రకాలైన వేధింపులు ఉన్నప్పటికీ రాష్ట్రంలోని ఏకైక ప్రతిపక్ష పార్టీగా వైసీపీ తన బాధ్యతను నెరవేర్చి తీరుతుందని జగన్ పేర్కొన్నారు. మొత్తం మీద జగన్ గత అయిదు నెలలుగా తన పర్యటనల మీద కూటమి ప్రభుత్వం పెడుతున్న కేసుల మీద పూర్తి వివారాలు తనదైన శైలిలో అందించారు. మరి వీటి మీద ఆయన జాతీయ స్థాయిలో పోరాడుతారా లేక ఇదే తీరున జనం దృష్టిలో ఉంచుతూ లోకల్ గా పోరాడుతారా అన్నది చూడాలని అంటున్నారు.

## దక్షిణాది రాష్ట్రాలు బలోపేతం కాకుండా 'వికసిత్ భారత్' సాధ్యం కాదు

మొదటిపేజీ తరువాయి

ఎల్‌డీఎఫ్, యూడీఎఫ్ వల్ల ఇది సాధ్యంకాదు. బలమైన దక్షిణాది రాష్ట్రాల అభివృద్ధి లేకుండా 'వికసిత్ భారత్' సాకారం కాదు. వికసిత్ భారత్‌కు మార్గం 'వికసిత్ కేరళం' ద్వారానే ఉంటుంది. కనుక ఇప్పటి నుంచి బీజేపీ ప్రాథమిక లక్ష్యం 'వికసిత్ కేరళం' అవుతుంది" అని అన్నారు.

సీఎం కుర్చీ కంటే అభివృద్ధికే ప్రధాన్యత

'వికసిత్ కేరళం మిషన్' లోగోను ఆవిష్కరించిన అమిత్ షా, ముఖ్యమంత్రి పీఠం కంటే కేరళ రాష్ట్ర అభివృద్ధే (వికసిత్ కేరళం) తమ ధ్యేయమని అన్నారు.

'పీఎఫ్ఐపై నిషేధం!

2022లో కేంద్ర ప్రభుత్వం 'పాపులర్ ఫ్రంట్ ఆఫ్ ఇండియా' (పీఎఫ్ఐ)తోపాటు, దాని అనుబంధ సంస్థలను చట్టవిరుద్ధమైనవిగా ప్రకటించింది. అయితే పీఎఫ్ఐపై కేరళ ప్రభుత్వం నిషేధం విధించలేదు. దీనిపై కూడా అమిత్ షా ఆగ్రహం వ్యక్తం చేశారు. 'పీఎఫ్ఐ సంస్థపై నిషేధం విధించే అన్ని అధికారాలు కేరళ ప్రభుత్వానికి ఉన్నప్పటికీ, ఎందుకు అలా చేయడం లేదని' ప్రశ్నించారు.

కానీ మోదీ సర్కార్ దేశ వ్యతిరేక శక్తులపై ఉక్కుపాదం మోపిందని, అందులో భాగంగా వివిధ ప్రాంతాలకు వ్యాపించిన పీఎఫ్ఐపై నిషేధం విధించి, దాని అగ్ర నాయకులను అరెస్ట్ చేయించిందని అమిత్ షా పేర్కొన్నారు.

కేడర్ కంటే అభివృద్ధికే ప్రాధాన్యం!

"బీజేపీ, సీపీఎం రెండూ కేడర్ అధారిత పార్టీలు. అయితే ఈ రెండు పార్టీల మధ్య ప్రధానమైన వ్యత్యాసం ఉంది. బీజేపీ కేడర్ కోసం కాకుండా రాష్ట్ర అభివృద్ధి కోసం పనిచేస్తుంది. కానీ సీపీఎం రాష్ట్ర అభివృద్ధి కంటే కార్యకర్తల ప్రయోజనాలకే ప్రాధాన్యం ఇస్తుంది" అని అమిత్ షా అన్నారు.

అసోం, త్రిపురల్లో బలమైన పార్టీలు ఉన్నప్పటికీ, అక్కడ బీజేపీ ప్రభుత్వాలను ఏర్పాటు చేసిందని, అలాగే తమిళనాడులో కూడా తమ పార్టీ అధికారంలోకి వస్తుందని అమిత్ షా అన్నారు.

ఇక 2026 కేరళ అసెంబ్లీ ఎన్నికల్లో విజయం సాధించి, ప్రభుత్వం ఏర్పాటు చేయడమే లక్ష్యంగా బీజేపీ బరిలోకి దిగుతుందని ఆయన ప్రకటించారు.

కేరళలో ఈ ఏడాది చివర్లలో స్థానిక సంస్థల ఎన్నికలు, వచ్చే ఏడాది అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలోనే అమిత్ షా కేరళలో బీజేపీ రాష్ట్ర కమిటీ కార్యాలయాన్ని, మొరార్జీ భవన్‌ను ప్రారంభించారు.

## మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ దిశగా భారత్ వేగంగా అడుగులు

మొదటిపేజీ తరువాయి

"నేడు భారతదేశపు గొప్ప బలాల్లో తయారీ రంగం ఒకటి. దీని ద్వారా పెద్ద సంఖ్య ఉద్యోగాలు సృష్టించబడుతున్నాయి. అందుకే తయారీ రంగాన్ని ప్రోత్సహించేందుకు ఈ సంవత్సరం బడ్జెట్లో మిషన్ మాన్యుఫాక్చురింగ్‌ను ప్రకటించాం. అంతేకాదు మేము మేక్ ఇన్ ఇండియా ప్రచారాన్ని బలోపేతం చేశాము. భారత్‌లో ఎలక్ట్రానిక్స్, మొబైల్ ఫోన్ తయారీ, రక్షణ తయారీ రంగాలు భారీ స్థాయిలో వృద్ధి సాధించాయి' అని మోదీ తెలిపారు.

11 లక్షల ఉద్యోగాలు సృష్టి

'పీఎల్ఐ స్కీమ్ కింద దేశంలో 11 లక్షల ఉద్యోగాలు సృషించబడ్డాయి. ముఖ్యంగా ఇటీవలి సంవత్సరాల్లో మొబైల్ ఫోన్, ఎలక్ట్రానిక్స్ రంగాలు బాగా విస్తరించాయి. నేడు దేశంలో రూ.11 లక్షల కోట్ల విలువైన ఎలక్ట్రానిక్స్ తయారవుతున్నాయి. గత 11 ఏళ్లలో ఈ రంగం 5 రెట్లు ఎక్కువగా వృద్ధిని సాధించింది. గతంలో మొబైల్ ఫోన్ తయారీలో 2-4 యూనిట్లు మాత్రమే ఉండేవి. కానీ ఇప్పుడు ఇవి 300 యూనిట్లకు పెరిగాయి. ఇందులో లక్షలాది మంది యువత పనిచేస్తున్నారు' అని మోదీ చెప్పారు.

రక్షణ ఉత్పత్తుల తయారీ

ఆపరేషన్ సిందూర్ తర్వాత రక్షణ ఉత్పత్తుల తయారీలో వేగవంతమైన వృద్ధి జరుగుతోందని మోదీ అన్నారు. " రక్షణ ఉత్పత్తుల తయారీలో భారత్ కొత్త రికార్డులు సృష్టిస్తోంది. మన డిఫెన్స్ ప్రొడక్షన్ ఏకంగా రూ.1.25 లక్షల కోట్లు దాటిపోయింది. నేడు మన దేశం ప్రపంచంలోనే మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించే దిశగా వేగంగా కదులుతోంది. ఇది మన యువత కృషికి ఓ నిదర్శనం" అని పేర్కొన్నారు.

సంక్షేమ పథకాల ద్వారా ఉపాధి!

ఇటీవల అంతర్జాతీయ కార్మిక సంస్థ (ఐఎల్ఓ) విడుదల చేసిన నివేదికను ప్రధాని మోదీ ఊటంకిస్తూ, 'ప్రభుత్వ సంక్షేమ పథకాలు ఉపాధి అవకాశాలను పెంచడంలో చాలా సహాయపడ్డాయి. ఐఎల్ఓ నివేదిక ప్రకారం, భారత్‌లో 90 కోట్ల మందికి పైగా పౌరులు ప్రభుత్వ సంక్షేమ పథకాల పరిధిలోకి వచ్చారు. దీని వల్ల వారికి ఉపాధి కల్పించడానికి ఎంతో తోడ్పడింది. ఉదాహరణకు, ప్రధాన మంత్రి ఆవాస్ యోజన కింద ఇప్పటి వరకు 4 కోట్లకు పైగా ఇళ్లు నిర్మించాం. దీని ద్వారా పేదలకు ఇళ్లు లభించడంతోపాటు, ఆ ఇళ్లను నిర్మించే క్రమంలో దేశవ్యాప్తంగా లెక్కలేనన్ని ఉద్యోగ అవకాశాలు సృష్టించబడ్డాయి. మరీ ముఖ్యంగా గ్రామాల్లో ఎక్కువ సంఖ్యలో ఉద్యోగాల సృష్టి జరిగింది' అని మోదీ అన్నారు.

## ఏపీలో 5 నగరాలకు కేంద్రం 'స్వచ్ఛ సర్వేక్షణ్' అవార్డులు... విశాఖకు 'మినిస్టీరియల్' అవార్డు

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-

ఏపీలోని 5 నగరాలు 'స్వచ్ఛ సర్వేక్షణ్' అవార్డులకు ఎంపికయ్యాయి. కేంద్ర ప్రభుత్వం తాజాగా ఈ ఏడాది 'స్వచ్ఛ సర్వేక్షణ్' అవార్డులను ప్రకటించింది. ఆంధ్రప్రదేశ్‌లోని విశాఖపట్నం, విజయవాడ, గుంటూరు, తిరుపతి, రాజమండ్రి నగరాలు పరిశుభ్రత విషయంలో ఉత్తమ ప్రదర్శన కనబరిచినందుకు ఈ అవార్డులకు ఎంపికయ్యాయి. ఇందులో విశాఖ నగరానికి' స్పెషల్ కేటగిరీ మినిస్టీరియల్' అవార్డు దక్కగా... విజయవాడ, గుంటూరు, తిరుపతి నగరాలు 'స్వచ్ఛ సూపర్ లీగ్ సిటీస్' కేటగిరీలో ఎంపికయ్యాయి. రాజమండ్రి నగరం రాష్ట్రస్థాయి మినిస్టీరియల్ అవార్డుకు ఎంపికైంది.స్వచ్ఛ భారత్ మిషన్‌లో భాగంగా నిర్వహించే ఈ సర్వేలో పట్టణాల్లోని పరిశుభ్రత, వ్యర్థాల నిర్వహణ, పౌరుల సహకారం, స్థిరమైన పరిష్కారాలు వంటి అంశాలను పరిగణనలోకి తీసుకున్నారు. విశాఖపట్నం రాష్ట్రంలోనే అగ్రస్థానంలో నిలిచినట్లు తెలుస్తోంది. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ఈ నగరాల పౌరులను, స్థానిక సంస్థలను అభినందించింది. స్వచ్ఛ సర్వేక్షణ్ అవార్డులు రాష్ట్రంలో పరిశుభ్రతపై అవగాహనను మరింత పెంచేందుకు దోహదపడతాయని అధికారులు ఆశాభావం వ్యక్తం చేశారు.

## ప్రధానమంత్రి ఆర్థిక సలహా మండలి చైర్మన్‌తో రేవంత్ రెడ్డి భేటీ

**తెలంగాణ అభివృద్ధి అంశంపై చర్చ**
**సమాఖ్య విధానంలో కేంద్రం, రాష్ట్రాలు పరస్పరం గౌరవించుకోవాలన్న ముఖ్యమంత్రి**
**రాష్ట్ర ఆదాయం వడ్డీలకే సరిపోతోందని రేవంత్ రెడ్డి ఆందోళన**

ప్రజాభూమిప్రతినిధి,హైదరాబాద్:-

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హైదరాబాద్‌లోని జుబ్లీహిల్స్‌లో గల తన నివాసంలో ప్రధానమంత్రి ఆర్థిక సలహా మండలి ఛైర్మన్ ఎస్. మహేంద్ర దేవ్‌తో సమావేశమయ్యారు. తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకువెళ్లే అంశంపై ఈ సందర్భంగా వారు చర్చలు జరిపారు. రాష్ట్రాలు అభివృద్ధి చెందితేనే దేశం ముందుకు వెళుతుందని రేవంత్ రెడ్డి అన్నారు. సమాఖ్య విధానంలో కేంద్రం, రాష్ట్రాలు పరస్పరం గౌరవించుకోవాలని ఆయన వ్యాఖ్యానించారు. హైదరాబాద్ నగరంతో పాటు రాష్ట్రంలోని పట్టణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాలపై దృష్టి సారించినట్లు ముఖ్యమంత్రి ఆయన దృష్టికి తీసుకువెళ్లారు. హైదరాబాద్ చుట్టూ రీజినల్ రింగ్ రోడ్డు నిర్మిస్తామని తెలిపారు. అనుసంధానంగా రేడియల్ రోడ్లను కూడా నిర్మిస్తున్నామని ఆయన పేర్కొన్నారు.అదే సమయంలో అధిక వడ్డీలకు తీసుకున్న రుణాలపై ముఖ్యమంత్రి ఆందోళన వ్యక్తం చేశారు. అధిక వడ్డీల కారణంగా రాష్ట్రాభివృద్ధి కుంటుపడుతోందని, తిరిగి చెల్లించడం కష్టంగా మారుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. వడ్డీలు చెల్లించడానికే అధిక ఆదాయం ఖర్చు చేయవలసి వస్తోందని అన్నారు. అధిక వడ్డీ రేట్లకు తీసుకున్న రుణాలపై వడ్డీ తగ్గించుకునే ప్రయత్నం చేస్తున్నామని ఆయన తెలిపారు.

## 599 మంది వేద పండితులకు రూ.3 వేలు నిరుద్యోగ భృతి: మంత్రి ఆనం

మొదటిపేజీ తరువాయి

కూటమి ప్రభుత్వం ఏర్పాటయ్యాక మొదటి ఏడాదిలో హిందూ ధర్మపరిరక్షణ, ఆలయాలకు పూర్వ వైభవం అంశాలపై టీటీడీ, దేవాదాయ శాఖలతో సీఎం చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. ఆ సమావేశంలో చర్చకు వచ్చిన అంశాల అధారంగా ఇరువురూ సంయుక్తంగా సమావేశం నిర్వహించి సమస్యల పరిష్కారానికి ఓ నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. ముఖ్యమంత్రి సూచనలతో తిరుమల అన్నమయ్య భవనంలో టీటీడీ, దేవాదాయ శాఖ అధికారులు ఈరోజు తొలిసారి సమావేశమయ్యారు. ఈ సమావేశంలో దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, టీటీడీ చైర్మన్ బీఆర్‌నాయుడు, ఈఓ శ్యామలరావుతో పాటు ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలు అంశాలపై చర్చించారు. దాదాపు రెండు గంటలపైగా భేటీ సాగింది. ఈ క్రమంలో టీటీడీ, దేవాదాయ శాఖలో గడచిన ఏడాది కాలంలో తీసుకొన్న నిర్ణయాలు, హిందూధర్మపరిరక్షణ, ఆలయాల పవిత్రత పునరుద్ధరణకు చేపట్టిన అంశాలపై చర్చించారు.ఎండోమెంట్ యాక్ట్ -9 మేరకు ఆలయాల ఆదాయంలో కొంత శాతం నిధులను దేవాదాయ శాఖకు కేటాయించే అంశపై సమావేశంలో చర్చ జరిగింది. కామన్ గుడ్ ఫండ్ కింద తొమ్మిది శాతం నిధులను ఎండోమెంట్ డిపార్ట్‌మెంట్‌కు కేటాయించడంపై చర్చించారు. రాష్ట్రంలో గుర్తించిన 590 మంది నిరుద్యోగ అర్చకులకు మూడు వేల రూపాయల గౌరవవేతనం, శ్రీవాణి ట్రస్టు ద్వారా ఏపీలో పునర్ నిర్మాణంలో ఉన్న ఆలయాలకు రూ.147 కోట్ల నిధుల విడుదలలో జాప్యం తదితర అంశాలపై చర్చలు జరిపారు. విజయవాడ కనక దుర్గ ఆలయానికి రెండో రహదారి నిర్మాణానికి టీటీడీ సహకారంపై సమావేశంలో చర్చించారు. అదేవిధంగా తిరుమల తిరుపతి దేవస్థానం కాలేజ్, పాఠశాలల్లో 192 పోస్టుల భర్తీపై చర్చ జరిపారు. టీటీడీలో వెయ్యి మంది అన్యమతస్థులు ఉన్నారని ఇటీవల కేంద్ర మంత్రి బండి సంజయ్ వ్యాఖ్యలు చేశారు. ఈ విషయంపై కూడా సమావేశంలో చర్చ సాగింది.

## పోలవరం దృష్టి మరల్చేందుకే బనకచర్ల ప్రస్తావన: వైఎస్ షర్మిల

ప్రజాభూమిప్రతినిధి,విజయవాడ:-



కడప వైఎస్సార్ ఆర్కిటెక్చర్ అండ్ ఫైన్ ఆర్ట్స్ వర్సిటీ విద్యార్థుల లైసెన్స్ సమస్యపై విజయవాడలోని సీవోఏ రాష్ట్ర అధికారిని కలిసి పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల వినతిపత్రం అందించారు. ఈ క్రమంలో షర్మిల మీడియాతో మాట్లాడుతూ పోలవరం ప్రాజెక్టు నుంచి దృష్టి మరల్చేందుకే బనకచర్ల గురించి మాట్లాడుతున్నారని అభిప్రాయపడ్డారు. బనకచర్ల ప్రాజెక్టుకు అవసరమైన 54 వేల ఎకరాల భూమిలో 15 వేల ఎకరాలు అటవీ భూములున్నాయని, వీటికి ఎలా అనుమతి సంపాదిస్తారని ప్రశ్నించారు. గత ప్రభుత్వ హయాంలో కడప వైఎస్సార్ ఆర్కిటెక్చర్ వర్సిటీలో లైసెన్సు లేకుండా విద్యార్థులను అడ్మిట్ చేసుకున్నారని కౌన్సిల్ ఆఫ్ ఆర్కిటెక్చర్ అనుమతి లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని షర్మిల చెప్పారు. కౌన్సిల్ అఫ్ ఆర్కిటెక్చర్ నుంచి లైసెన్సు లేకుండా వర్సిటీ తరగతులు ప్రారంభించారని సీవోఏ లైసెన్సు లేకపోతే విద్యార్థుల గుర్తింపు ప్రశ్నార్థకమవుతుందన్నారు. విద్యార్థులకు సర్టిఫికెట్లు ఇచ్చి ప్రభుత్వమే న్యాయం చేయాల్సిన అవసరముందని పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల కోరారు.మరోవైపు వైఎస్సార్సీపీ పాలనలో నాటి సీఎం జగన్ మూడు రాజధానులంటూ చివరకు ఒక్కటి కూడా కట్టకుండా, అమరావతి నిర్మాణాన్నీ ఆపేసి రాష్ట్రాన్ని నాశనం చేశారని ఏపీసీసీ అధ్యక్షురాలు షర్మిల విమర్శించారు. అమరావతిలో రాజధానికి శంకుస్థాపన జరిగిన ప్రాంతాన్ని శుక్రవారం ఆమె పరిశీలించి మీడియాతో మాట్లాడారు. విభజన చట్ట ప్రకారం అమరావతిని నిర్మించాల్సిన బాధ్యత కేంద్రంపై ఉందని, కానీ కేవలం రూ.10 వేల కోట్లు ఇచ్చి చేతులు దులిపేసుకుందని విమర్శించారు. రూ.లక్ష కోట్లయినా కేంద్రమే ఇవ్వాలని డిమాండ్ చేశారు. 'ఇటీవల ప్రధాని మోదీ వచ్చినా చేసిందేమీ లేదని ధ్వజమెత్తారు. ప్రత్యేక హోదా, పోలవరం, నూతన రాజధాని వంటి విభజన హామీలేవీ అమలు కాలేదవి విమర్శించారు. రెండోదశ భూ సమీకరణను కాంగ్రెస్ వ్యతిరేకిస్తుందని అన్నారు. రాజధాని నిర్మాణానికి 25 వేల నుంచి 33 వేల ఎకరాలను ప్రభుత్వం సమీకరించిందని తెలిపారు. ప్రభుత్వ భూములతో కలిపి మొత్తం 50 వేల ఎకరాల్లో సింగపూర్‌ను తలపించేలా అమరావతిని కడతామని గొప్పలకు పోయిందని ఆరోపించారు. కానీ క్షేత్రస్థాయిలో పరిస్థితి అందుకు భిన్నంగా ఉందని షర్మిల విమర్శించారు.

**అనుమతులు లేకుండా యూనివర్సిటీ ప్రారంభించడం పెద్ద తప్పు: షర్మిల**

ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల కడపలోని వైఎస్ఆర్ ఆర్కిటెక్చర్ యూనివర్సిటీ విద్యార్థుల సమస్యలపై ఆందోళన వ్యక్తం చేశారు. విజయవాడలో కౌన్సిల్ అఫ్ ఆర్కిటెక్చర్ (సీఓఏ) అధికారులతో భేటీ అయిన షర్మిల, విద్యార్థుల భవిష్యత్తు కోసం వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. దీనిపై ఆమె ఎక్స్ లో స్పందించారు."కడప వైఎస్ఆర్ ఆర్కిటెక్చర్ యూనివర్సిటీ విద్యార్థుల పక్షాన సీఓఏ అధికారులను విజయవాడలో కలవడం జరిగింది. గత ప్రభుత్వ హయంలో సీఓఏ అనుమతులు లేకుండా అడ్మిషన్లు చేశారు. ఇప్పుడు విద్యార్థులకు సర్టిఫికెట్లు రావడం లేదు. వందలాది మంది విద్యార్థుల జీవితాలు అగమ్యగోచరంగా మారాయి. సీఓఏ అనుమతులు లేకుండా లైసెన్సులు రావడం లేదు. విద్యార్థులు తీవ్ర ఆందోళనలో ఉన్నారు. ఈ విద్యార్థుల కష్టాలు నేను ప్రత్యక్షంగా చూశా. ఆనాడు అనుమతులు లేకుండా యూనివర్సిటీ ప్రారంభించడం పెద్ద తప్పు. ఈ తప్పు సరిదిద్దాల్సిన బాధ్యత కూటమి ప్రభుత్వంపై ఉంది. రెండేళ్లుగా విద్యార్థులు పోరాటం చేస్తున్నా ఫలితం లేదు. వెంటనే సీఓఏ అనుమతులు తీసుకొని విద్యార్థులకు సర్టిఫికెట్లు ఇవ్వాలని కోరాం. ఢిల్లీ స్థాయిలో సీఓఏను కలుస్తాం అని హెచ్చరించాం. ఒక నెల గడువు ఇచ్చాం. అధికారులు సానుకూలంగా స్పందించారు. ఈ తప్పును సరిద్దుతున్నాం అని హామీ ఇచ్చారు. నెల రోజుల్లో వైఎస్ఆర్ యూనివర్సిటీ విద్యార్థుల సమస్య పరిష్కారం కాకపోతే ఢిల్లీకి వెళతామని కాంగ్రెస్ పార్టీ తరపున హెచ్చరిస్తున్నాం" అని షర్మిల స్పష్టం చేశారు.

# వైజాగ్ ఏసీఏ వి.డి.సి.ఎ ఇంటర్నెషనల్ క్రికెట్ స్టేడియం

ప్రజా భూమి విశాఖ ప్రతినిధి




ఆంధ్రా ప్రీమియర్ లీగ్ సీజన్-4 కి సంబంధించి వివరాలు తెలియజేసేందుకు మీడియా సమావేశం నిర్వహించిన ఏపీఎల్ గవర్నింగ్ కౌన్సిల్ చైర్మన్ రావు వెంకట సుజయ్ కృష్ణ రంగారావు , ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ సెక్రటరీ , రాజ్య సభ ఎంపీ సానా సతీష్ బాబు ఈ సమావేశంలో పాల్గొన్న ఏసీఏ ఉపాధ్యక్షుడు పి.వెంకట రామ ప్రశాంత్, ఏసీఏ కోశాధికారి దండమూడి శ్రీనివాసరావు , కౌన్సిలర్ దంతు గౌరు విష్ణు తేజ్ ఏసీఏ గవర్నమింగ్ కౌన్సిల్ ఛైర్మన్ రావు వెంకట సుజయ్ కృష్ణ రంగారావు పాయింట్స్ఏపీఎల్ సీజన్ -4 మారుమూల ప్రాంతాల క్రికెట్ క్రీడాకారులకు ఇదో చక్కటి అవకాశం.క్రికెట్ లో కొత్త టాలెంట్ ను ప్రోత్సహించడానికి ఏపీఎల్ ఒక చక్కటి వేదికవైజాగ్ లో ఐపీఎల్ తరహాలో ఏపీఎల్ నిర్వహించబోతున్నాముగత ఏపీఎల్ మూడూ సీజన్ల కంటే ఈ సారి ఏపీఎల్ సీజన్ 4ను ప్రతిష్టాత్మకంగా నిర్వహించబోతున్నముగతంలో ఏపీఎల్ లో 6 ఫ్రాంచైజీ లు ఉండేవి, ఈ సారి 7 ఫ్రాంచైజీ లు ముందుకొచ్చాయి..ఫ్రాంచైజీ లు ఫీజు 75 లక్షలు ఉండేది ఇప్పుడు 2 కొట్లుకు పెరిగింది.ఈ నెల 14 వ తేదీన ఏపీఎల్ సీజన్ -4 కి సంబంధించి రాడిషన్ బ్లూ లో అక్షన్ జరగబోతుంది..మెయిన్ ప్లేయర్స్ ను ఫ్రాంచైజ్ లు రిటేయిన్ చేసుకున్నాయి..గత సీజన్ లో 15 మ్యాచ్ లు జరగ్గా, ఈ సీజన్ లో 21 లీగ్ మ్యాచ్లు, 4 ప్లే ఆఫ్స్ మొత్తం 25 మ్యాచులు జరుగుతాయి...ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ సెక్రటరీ , రాజ్య సభ ఎంపీ సానా సతీష్ బాబు పాయింట్స్లిఆగస్టు 8 నుంచి ఏపీఎల్ సీజన్-4 మ్యాచ్ లు జరుగుతాయిఏపీఎల్ సీజన్ -4 లో 25 మ్యాచులు వైజాగ్ స్టేడియంలోనే జరుగుతాయి. వచ్చే ఏడాది మంగళగిరి, వైజాగ్ , కడప స్టేడియాల్లో ఏపీఎల్ మ్యాచులు ప్రాంతాల వారీగా నిర్వహిస్తాముస్టీల్ ఎక్ఛేంజ్ ఆఫ్ ఇండియా, మైత్రి వంటి సంస్థలు ఈసారి ఫ్రాంచైజ్ లుగా ముందుకు రావడం ఏపీఎల్ కు శుభ పరిణామం

# స్వాతిషాపింగ్ మాల్ ఐదు తరాల నమ్మకం

## ముఖ్య అతిథి: ప్రముఖ ప్యానిండియా సినీతార శ్రీలీల

ప్రజా భూమి విశాఖ ప్రతినిధి



స్వాతి షాపింగ్ మాల్, గత 50 ఏళ్లుగా అనేక కుటుంబాల ఆకాంక్షలు, అభిరుచులను తీర్చిన ఒక నమ్మకపాత్రమైన షాపింగ్ మాల్. ఇప్పుడు, విశాఖపట్నంలోని జగదాంబ సెంటర్లో అత్యాధునిక, నాలుగు అంతస్తుల ఫ్యాషన్ ప్రపంచాన్ని ప్యానిండియా సినీతార శ్రీలీల గారిచే ఘనంగా ప్రారంభించి మీకందిస్తోంది. ఇది కేవలం షాపింగ్ కాదు ఒక అద్భుత అనుభవం! ఇక్కడ ప్రతి వస్త్రం ఒక కథను చెబుతుంది, ప్రతి ఫాబ్రిక్ ఒక కళాఖండంలా మెరుస్తుంది. 'గ్లోబల్ ఫ్యాషన్ లోకల్ హృదయం'- ఇది ప్రతి తరానికి సంబంధించిన మంత్రం. ఆధునిక ఫ్యాషన్, సంప్రదాయ విలువలలో పాటు కుటుంబ ఆకాంక్షలు ఒకే చోట కలిసేలా రూపొందిన మా స్వాతి షాపింగ్ మాల్ ఒక సంపూర్ణ సకుటుంబ ఫ్యాషన్ మాల్!మీరు ఎప్పుడయినా విన్నారా?అగ్గిపెట్టెలో ఒదిగిపోయేంత నాజూకు పట్టు చీర గురంచి... పరిమళం వెదజల్లే పట్టుచీర గురించి.రంగులు మార్చే పట్టుచీర గురించి... రండి ఈ అద్భుతాలను మీరే కళ్ళారా చూడండి!

# నిర్మాణ కార్మికుల కోసం ఉచిత ఆరోగ్య శిబిరం

## భీమిలి ఎమ్మెల్యే గంటా ప్రారంభం

ప్రజా భూమి విశాఖ ప్రతినిధి



నగరంలోని నిర్మాణ కార్మికుల కోసం నిర్వహించిన ఉచిత ఆరోగ్య శిబిరాన్ని భీమునిపట్నం ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు శనివారం ప్రారంభించారు. ఈ శిబిరాన్ని కాన్ఫెడరేషన్ ఆఫ్ రియల్ ఎస్టేట్ డెవలపర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా ( సి ఆర్ ఈ డి ఐ ) విశాఖపట్నం చాప్టర్, ఎం కే వన్ మరియు గీతం ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ అండ్ రీసెర్చ్ ( ఐ ఎం ఎస్ ఆర్ ) సంయుక్తంగా ఏర్పాటు చేశాయి.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ %-% "నిర్మాణ రంగానికి బలంగా నిలిచే కార్మికుల ఆరోగ్యాన్ని కాపాడేందుకు నిర్వహించిన ఈ కార్యక్రమం అభినందనీయం. శారీరకంగా కష్టపడే ఈ వర్గానికి ఆరోగ్య పరిరక్షణ ఎంతో అవసరం. అందుకు ప్రతి ఒక్కరూ చేతులు కలపాలి" అన్నారు.ఈ ఆరోగ్య శిబిరంలో విశాఖపట్నంలోని వివిధ నిర్మాణ ప్రాజెక్టుల్లో పనిచేస్తున్న 200 మందికి పైగా కార్మికులు పాల్గొన్నారు. వారికి ఉచిత వైద్య పరీక్షలు, రోగ నిర్ధారణ సేవలు, ఈ ఎన్ టి ఆరోగ్య సలహాలు అందించడంతో పాటు, బీపీ, షుగర్, , కంటి, దంత పరీక్షలు నిర్వహించబడినట్లు జి ఐ ఎం ఎస్ ఆర్ వైద్య నిపుణులు తెలిపారు. జీవనశైలి వ్యాధులు, వృత్తిపరమైన ఆరోగ్య సమస్యలపై నిపుణులు మార్గదర్శనం చేశారు. శిబిరానికి హాజరైన ప్రతి కార్మికుడికి ఉచిత మందులు, ఫలహారాలు కూడా పంపిణీ చేశారు.

క్రెడాయ్ కార్యనిర్వాహక సభ్యులు మాట్లాడుతూ %-% "ఈ కార్యక్రమం మా సామాజిక బాధ్యతలో భాగంగా జరిగింది. పరిశ్రమ అభివృద్ధికి కార్మికుల కృషి మాధుర్యంగా నిలుస్తోంది. కేవలం ఉపాధి కల్పించడమే కాకుండా, వారి ఆరోగ్య రక్షణ కూడా మా బాధ్యత" అన్నారు.క్రెడాయ్ యువజన మరియు మహిళా విభాగాల ప్రతినిధులు మాట్లాడుతూ %-% "ఇది ప్రారంభం మాత్రమే. భవిష్యత్తులో మరిన్ని ఆరోగ్య శిబిరాలు, అవగాహన కార్యక్రమాలు చేపట్టేలా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నాం" అని వివరించారు. ఈ ఆరోగ్య శిబిరంలో పాల్గొన్న నిర్మాణ కార్మికులు, అందించిన సేవలకు నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు.

# రాష్ట్రం ఆర్థికంగా కష్టాల్లో ఉన్నా వెనుక్క తగ్గడం లేదు

## ఇచ్చిన మాట ప్రకారం అన్ని హామీలు అమలయ్యేలా తొలి అడుగు పడింది

## సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో పరిటాల శ్రీరామ్

ప్రజా భూమి ధర్మవరం ప్రతినిధి



రాష్ట్రం ఆర్థికంగా కష్టాల్లో ఉన్నా సంక్షేమ పథకాలు అమలు చేయడంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వెనక్కు తగ్గడం లేదని ధర్మవరం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ పరిటాల శ్రీరామ్ అన్నారు.తాడిమర్రి మండలం శివంపల్లి గ్రామంలో జరిగిన సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.స్థానిక టీడీపీ నాయకులు, గ్రామస్థులు శ్రీరామ్ కు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆయన ఇంటింటికీ వెళ్తూ ఏడాది కాలంలో చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల గురించి వివరించారు. ఇంట్లో ఎంత మంది ఉన్నారు. ఎవరెవరికి ఏ ఏ పథకాలు అందుతున్నాయన్నది వివరించారు. చాలా చోట్ల సంక్షేమ పథకాలపై హర్షం వ్యక్తమైంది కొంత మంది పథకాలు రాలేదని చెప్పగా అందుకు గల కారణాలు అడిగి తెలుసుకున్నారు. వీటిని వెంటనే అధికారుల దృష్టికి తీసుకెళ్తామని హామీ ఇచ్చారు. గ్రామంలో సమస్యలు కూడా శ్రీరామ్ దృష్టికి తీసుకొచ్చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తాము చేసింది చెప్పుకోవడంతో పాటు ప్రజల సమస్యలు తెలుసుకోవడానికి ఇది మంచి అవకాశం అన్నారు. ప్రస్తుతం ప్రజలు చెబుతున్న సమస్యలకు కూడా పరిష్కారం చూపిస్తామన్నారు. ఐదేళ్ల వైసీపీ పాలనలో ఆర్థిక విధ్వంసం జరిగిందన్నారు. కనీసం రాష్ట్రానికి అప్పులు పుట్టే పరిస్థితి కూడా లేకుండా చేశారన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు వచ్చాక ఈ పరిస్థితుల్ని చక్కదిద్దుతున్నారన్నారు.ఆర్థిక పరిస్థితి బాగా లేకున్నా ఇటు సంక్షేమ పథకాలు అమలు చేయడంలోనూ, అటు అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించడంలో ఎక్కడా రాజీ పడటం లేదన్నారు. తొలి ఏడాదే రాష్ట్రాన్ని అభివృద్ధి వైపు నడిపించారని.ఇంకా నాలుగేళ్లలో చేయాల్సింది చాలా ఉందన్నారు. ఇందుకు ప్రజల సహకారం కావాలని శ్రీరామ్ అన్నారు. మరోవైపు తాడిమర్రి మండలంలోని నాయకులతో శ్రీరామ్ సమావేశం నిర్వహించారు. సుపరిపాలన కార్యక్రమం గ్రామాల్లో ఏ విధంగా సాగుతోందని ఆరా తీశారు.బూత్ ఇన్ ఛార్జిలు డోర్ టూ డోర్ వెళ్లాలని సూచించారు.ఈ కార్యక్రమం విషయంలో నిర్లక్ష్యంగా ఉంటే పార్టీ ఉపేక్షించదన్నారు. కచ్చితంగా ఎవరి బాధ్యత వారు పార్టీలో నెరవేర్చాల్సిందేనని..ఇది ప్రజల వద్దకు వెళ్లేందుకు మంచి అవకాశం అని శ్రీరామ్ నాయకులతో అన్నారు.

# అన్నసమారాధన చేస్తున్న కళ్ళే నాగేశ్వరరావు కుటుంబ సభ్యులు

## అన్నార్తుల ఆకలి తీరుస్తున్న కళ్ళే లలిత ట్రస్ట్..

## 45నెలలు నుండి ప్రతి నెల నిత్యాన్నదానం..

ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ:



అన్నార్తుల ఆకలి తీర్చడంలో కళ్ళే లలిత ట్రస్ట్ ఎంతగానో ఉపయోగపడుతుందని స్థానికుల ప్రజలు అంటున్న మాటగా ఉంది.స్వర్గీయ కళ్ళే లలిత భౌతికంగా దూరమై 45నెలలు గడుస్తున్నా... ప్రతి నెల స్వర్గీయ కళ్ళే లలిత జ్ఞాపకార్థం పేదలకు,అన్నార్తులకు అన్నసమారాధన కార్యక్రమం నిర్వహిస్తున్నామని కళ్ళే లలిత ట్రస్ట్ అధ్యక్షుడు కళ్ళే నాగేశ్వరరావు అన్నారు.అజిత్ సింగ్ నగర్ స్వర్గీయ కళ్ళే లలిత వీధిలో పేదలకు అన్నసమారాధన కార్యక్రమం శనివారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కళ్ళే లలిత ట్రస్ట్ అధ్యక్షుడు కళ్ళే నాగేశ్వరరావు, డైరెక్టర్లు కళ్ళే సీతా మహాలక్ష్మి ,జయదుర్గ, మేఘవాణి పాల్గొని స్వర్గీయ కళ్ళే లలిత చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో ట్రస్ట్ అధ్యక్షులు కళ్ళే నాగేశ్వరరావు పాల్గొని పేదలకు అన్నసమారాధన నిర్వహించారు.ఈ సందర్భంగా కళ్ళే నాగేశ్వరరావు మాట్లాడుతూ స్వర్గీయ కళ్ళే లలిత భౌతికంగా దూరమైన నాటి నుండి ప్రతి నెల 12వ తేదిన క్రమం తప్పకుండా గత 45నెలలు నుండి పేదలకు సింగ్ నగర్ ప్రాంతం లోని కళ్ళే లలిత వీధి వద్ద అన్న సమారాధన కార్యక్రమం నిర్వహి స్తున్నామని అన్నారు. తమకు కలిగిన ఆర్థిక స్తోమత బట్టి పేదలకు ఆహారాన్ని అందజేయడం జరిగిందని అన్నారు.కళ్ళే లలిత బ్రతికి ఉన్న రోజులలో పేదలకు అన్నసమారాధన చేయాలని తెలపడం జరిగిందని అందుకే ప్రతి నెల పేదలకు బోజనాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని ఆయన అన్నారు.రానున్న రోజులలో కళ్ళే లలిత ట్రస్ట్ సేవలు ద్వారా పేదలకు మరింత సహాయ సహకారాలు అందిస్తామని అన్నారు.ఈ కార్యక్ర మంలో ట్రస్ట్ డైరెక్టర్ ముప్పూరి హరీష్, ఎమ్.జశ్విన్,జి. ధ్రువన్ స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# పబ్లిక్ పరీక్షను ప్రైవేటు యాజమాన్యానికి అప్పజెప్పి చేతులు దులుపుకుంటున్న ప్రభుత్వం...

**వేల నుండి లక్షలాది రూపాయలు సంపాదించుకుంటున్న ప్రైవేట్ కాలేజీలు**

**రెగ్యులర్గా చదివే విద్యార్థుల కన్నా ఈ విద్యార్థుల మిన్న...**

**అంతా చూసి కాపీలే... అభ్యర్థి హాజరు కాబోయే నా పర్వాలేదు....**

**కాలేజీ యాజమాన్యమే ఆ పరీక్ష రాయించేస్తుంది ....**

**పోటీ పరీక్షలకు నిర్వహిస్తున్న పరీక్ష కన్నా...ప్రమోషన్లు వచ్చే పరీక్ష లే మిన్న...**

ప్రజా భూమి అడ్డతీగల



పాఠశాలలో పబ్లిక్ పరీక్షలు రాయాలంటే చాలా పగడ్బందీగా రాష్ట్ర ప్రభుత్వం అంది జాగ్రత్త చర్యలు తీసుకుంటూ నిర్వహిస్తూ ఉంటుంది. మరి ప్రైవేటుగా జరిగే అనగా ఎవరు డిస్టెన్స్ ఎడ్యుకేషన్ సంబంధించిన పరీక్షలకు ప్రభుత్వ పరివేక్షణ గాని పోలీస్ బందోబస్తు గాని లేకపోవడం విడ్డూరంగా అనిపిస్తుంది. రాష్ట్రవ్యాప్తంగా అనేక సెంటర్స్ లలో ఈ డిస్టెన్స్ ఎడ్యుకేషన్ సంబంధించి పరీక్షలను వివిధ విద్యాలయాలు ద్వారా విద్యార్థులతోపాటు ఉద్యోగాలు పొందిన అభ్యర్థులు కూడా ఈ పరీక్షలు రాస్తూ తాము 10వ తరగతి పాస్ అయిన ఫెయిల్ అయిన లేక ఇంటర్మీడియట్ చదివిన చదవకపోయినా ఆయా ఉద్యోగాలను బట్టి వారు ఈ డిస్టెన్స్ ఎడ్యుకేషన్లో జాయిన్ అయితే ఈ ఎగ్జామినేషన్స్ లో పరీక్షలు రాయడం జరుగుతుంది. దీనిలో ఉత్తీర్ణులు అయితే వారిచ్చే సర్టిఫికెట్ అనంతరం వారు రాష్ట్ర కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలలో ప్రమోషన్ పొందేందుకు అవకాశం ఉంటుంది. దీని నిమిత్తం ఒక్కొక్క డిస్టెన్స్ ఎడ్యుకేషన్ విద్యార్థి సంవత్సరానికి ఆ పరీక్ష లో పాల్గొనానికి 6,500 రూపాయలతో జాయిన్ కావాలి. ఈ ఎడ్యుకేషనల్ కి మధ్యవర్తిగా వ్యవహరించే బాధ్యత గల ఎంఈఓ గానీ ప్రైవేట్ వ్యక్తులు గాని వారి నుండి మరి కాస్త వేసుకుని సుమారు 10000 నుండి 12,000 వరకు వసూలు చేస్తూ ఉంటారు. అంతేకాక పరీక్షలు సమయంలో ఒక్కొక్క విద్యార్థి 5 వేల రూపాయలు నుండి 7 వేల రూపాయల వరకు ఆయా పరీక్ష కేంద్రాల యజమాన్యానికి ఇవ్వవలసి ఉంటుంది. ఈ కోవలో వసూలు చేసిన సొమ్మును డిపార్టెంటల్ ఆఫీసర్ తో పాటు పరీక్షా కేంద్రంలో పాల్గొన్న ఇన్విలేటర్లకు ఆ కేంద్రంలో పరిక్ష రాస్తున్న కాలేజీ యాజమాన్యాలకు ఇలా మొత్తం కలిపి ఐదు నుండి 10 లక్షలు వరకు విద్యార్థుల నుండి ఆయా పరీక్ష నిర్వాహకులు వసూలు చేయడం జరుగుతుంది.

మరి రెగ్యులర్ గా విద్యా సంవత్సరం అంతా ఆయా పాఠశాలలకు లేదా కాలేజీలకు వెళ్లి విద్యార్థులు పబ్లిక్ ఎగ్జామినేషన్ పేరుతో రాష్ట్ర ప్రభుత్వాలు కేంద్ర ప్రభుత్వాలు ఎంతో పగడ్బందీ చర్యలు చేపట్టిన నేపథ్యంలో ఈ డిస్టెన్స్ ఎడ్యుకేషన్ పరీక్షల నిర్వహణలో ఎందుకు సమత తల్లి ప్రేమను చూపిస్తుంది. దీనిలో ఉన్న అంతర్గత రహస్యం ఏమిటి...? అని పలువురు ప్రశ్నిస్తున్నారు. ఈ పరీక్షలు నిర్వహిస్తున్న ఖర్చు అంతా కూడా ఆ పరిక్షలు రాస్తున్న వ్యక్తులు కాలేజీ యజమాన్యానికి ఇస్తున్న సొమ్ము అంతా కలిపితే లక్షలాది రూపాయలు అవుతుంది. ఈ సొమ్మంతటిలో కొంత భాగము మాత్రమే ఇన్జులేటర్సు డిపార్టెంట్ ఆఫీసర్ ఎంఈఓ డి ఇ ఓ ఆర్ఓ లతోపాటు కొంతమందికి చేతులు తడిపి మొత్తం అంతా స్వాహా చేస్తున్న ఆయా కాలేజీ యాజమాన్యాలను ఎందుకు ప్రభుత్వం పట్టించుకోవటం లేదని ఆరా తీస్తున్నారు. ఈ నేపథ్యంలో తూర్పుగోదావరి జిల్లాలో కొన్ని ప్రైవేటు కాలేజీలు అల్లూరి సీతారామరాజు జిల్లాలో మరికొన్ని కాలేజీలు కాకినాడ జిల్లాలో ఇంకొన్ని ప్రైవేటు కాలేజీలు అలాగే కోనసీమ జిల్లాలో కూడా ఈ డిస్టెన్స్ ఎడ్యుకేషన్ పరీక్షలు నిర్వహిస్తున్నారు. ఆయా పరీక్షలలో వందలాదిమంది ఉద్యోగులు ప్రైవేటు వ్యక్తులు వయసుతో సంబంధం లేకుండా పరీక్షలు రాయడం పరిపాటయింది. ఈ నేపథ్యంలో ప్రైవేట్ యాజమాన్యాలతో పాటు ప్రభుత్వ కాలేజీలు కూడా ఈ పరీక్షలను నిర్వహిస్తున్న ప్రభుత్వం ఎందుకు ప్లేయింగ్ స్క్వాడ్లను గాని డిపార్టెంట్ స్క్వాడ్లను గాని వేయకుండా పరీక్షలు నిర్వహిస్తూ ప్రభుత్వ అధికారులతో పాటు ప్రైవేటు వారికి కూడా సొమ్ములు పంచి పెడుతున్న కాలేజీలపై కను దృష్టి ఎందుకు సారించలేదని పలువురు ప్రశ్నిస్తున్నారు. వయసు మీద పడుతూ ఉద్యోగం చేస్తున్న వారు ప్రమోషన్ పొందేందుకు కొందరు ఈ పరీక్షలు రాస్తుంటే ఏ చదువు లేకుండా ఏకంగా ఈ చూచికాపి పరీక్షలు రాసి మేము డిగ్రీలు సంపాదించాము మాకు డిగ్రీ ఉందని వారిచే సర్టిఫికెట్లను అధికారులకు చూపించుకుంటూ వారి వయసు తగ్గించుకునే ప్రయత్నం తో పాటు తమ ఉద్యోగాల్లో ప్రమోషన్ పొందేందుకు ఈ పరీక్షలు జరుగుతున్నాయని ఆరోపణలు ఉన్నాయి. ఈ కోవలోనే తూర్పుగోదావరి జిల్లాలోని గోకవరం రాజమండ్రి అల్లూరి సీతారామరాజు జిల్లాలోని అడ్డతీగల పాడేరు డొంకరాయి కాకినాడ జిల్లాలోని పెద్దాపురం జగ్గంపేట తుని తదితర ప్రాంతాలలో డిస్టెన్స్ ఎడ్యుకేషన్ ఎగ్జామినేషన్స్ జరుగుతున్నాయి. ఈ పరీక్షల నిర్వహణకు కనీసం హొంగార్డు కూడా సెక్యూరిటీ లేకుండా ప్రైవేట్ యాజమాన్యాలే తమ ఇష్టారాజ్యంగా పుస్తకాలు పెట్టి కాండిడేట్ హాజరు కాకపోయినా వారే తమ సిబ్బందితో ఆ పరిక్షలు అభ్యర్థి తరపున రాయించడం జరుగుతుంది. ఇందుకుగాను ఆయా పరీక్షా కేంద్రాల యాజమాన్యం మరికొంత సొమ్మును వారి నుండి ఎక్కువ మొత్తంలో వసూలు చేయడం జరుగుతుంది. ఈ తతంగానికి చెక్ పెట్టకపోతే ఎంతమంది విద్యార్థులు చదువుకున్న చదువుకు విలువ లేకుండా పోతుందని ఈ డిస్టెన్స్ ఎడ్యుకేషన్ ద్వారా చదివే విద్యార్థులే ప్రభుత్వ ఉద్యోగాల్లో మరికొన్ని సంవత్సరాలు కొనసాగితే రెగ్యులర్ గా చదువుకునే విద్యార్థులకు వయసు అయిపోయిన ఉద్యోగాలు రావని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఒక్క నిమిషం ఆలస్యమైతే వివిధ ప్రభుత్వ ఉద్యోగాలకు సంబంధించిన పరీక్షల్లో ఆయా విద్యార్థులను వెనక్కి పంపించే పరిస్థితులలో మరి ఈ డిస్టెన్స్ ఎడ్యుకేషన్ విద్యార్థులకు ఎటువంటి నియమ నిబంధనలు వర్తించవా అని రెగ్యులర్ గా చదివే విద్యార్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మరి మరికొన్ని రోజులు ఉండగానే డిస్టెన్స్ ఎడ్యుకేషన్ పరీక్షలు రాస్తున్న పరీక్ష కేంద్రాలపై పకడ్బందీ చర్యలు చేపట్టకపోతే నిజమైన విద్యార్థులకు ప్రభుత్వం అన్యాయం చేస్తుందని వారు ఆరోపిస్తున్నారు. ఇప్పటివరకు జరిగిన పరిస్థితులతో పాటు మరికొద్ది రోజుల్లో నిర్వహించే పరీక్షలపై కూడా పోలీసు రెవెన్యూ తో పాటు విద్యాశాఖ అధికారులు కూడా దృష్టి సారించాలని విద్యావేత్తలు విద్యార్థులు వారి తల్లిదండ్రులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు.

# ధర్మవరంలో రెండో రోజు పాదయాత్ర చేపట్టిన మంత్రి సత్య కుమార్ యాదవ్

## సంక్షేమాన్ని నిలబెట్టే పాలన - రాజకీయ భేదాలకు అతీతంగా సేవే మా మార్గం

ప్రజా భూమి ధర్మవరం ప్రతినిధి





ధర్మవరం పట్టణంలో రెండవ రోజు పాదయాత్ర ఎన్డీఏ కూటమి నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా విజయవంతంగా ముగిసింది. ధర్మవరం ఎమ్మెల్యే, ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్,ధర్మవరం టిడిపి నియోజకవర్గ ఇంచార్జ్ పరిటాల శ్రీరామ్,జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో పాదయాత్రలో అనేక సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించుకుంటూ,ప్రజలకు చేదోడు వాదోడుగా నిలిచారు.18వ వార్డు రాఘవేంద్ర స్వామి కళ్యాణ మండపం నుంచి ప్రారంభమైన ఈ పాదయాత్ర 19వ వార్డు ఇందిరా నగర్,20వ వార్డు పిఆర్టి వీధి వరకు సాగింది.ప్రజల హృదయాలకు మంత్రి నేరుగా దగ్గరవుతూ,గడప గడపకీ వెళ్లి సమస్యలు అడిగి తెలుసుకుంటూ, అధికారులతో కలసి వెంటనే పరిష్కారానికి చర్యలు తీసుకోవడం ప్రజలలో విశ్వాసాన్ని కల్పించింది. ఈ పాదయాత్రలో శాసన మండలి డిప్యూటీ చైర్ పర్సన్ జకియా ఖానమ్ కూడా పాల్గొన్నారు. ఇందిరా నగర్ ప్రాంతంలోని ఓ లాండ్రీ దుకాణం వద్ద మంత్రి స్వయంగా ఇస్త్రీ పెట్టె పట్టుకుని అక్కడి నివాసితుని చొక్కాను ఇస్త్రీ చేశారు.నాకు చిన్నతనంలో నేనే బట్టలు ఉతికి,నేనే ఇస్త్రీ చేసుకునేవాడిని, నేనెక్కడి నుంచి వచ్చానో ఎప్పటికీ మర్చిపోను మంత్రి తెలిపారు.ఈ పాదయాత్రలో భాగంగా పలువురు నివాసితులు మంత్రిని కలిసి తమ సమస్యలను వివరించారు.ఇంటి పట్టా ఉన్నా ఇల్లు లభించకపోవడం, మురికి కాలువల సమస్యలు,సీసీ రోడ్ల అవసరం, జనవాసాల్లో జంగిల్ క్లియరెన్స్, నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలి వంటి అంశాలపై ప్రజలుమంత్రికి తెలియజేశారు. ఇందుకు స్పందనగా మంత్రి త్వరలో జాబ్ మేళా నిర్వహిస్తున్నట్టు ప్రకటించారు. అలాగే టిడికో హౌసింగ్ లబ్ధిదారులకు ఇళ్లు ఇప్పించేందుకు తగిన చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా శ్రీ సత్యసాయి వాటర్ సప్లైలో పనిచేస్తున్న 538 మంది కార్మికులు మంత్రిని మర్యాదపూర్వకంగా కలిసి మూడు నెలలుగా వేతనాలు అందకపోతున్న సమస్యను విన్నవించుకున్నారు.మంత్రి సమస్యను సీరియస్గా పరిగణించి వెంటనే పరిష్కారం కోసం సంబంధిత శాఖలను ఆదేశించారు.ఈ పాదయాత్రలో భాగంగా మంత్రి మీడియాతో మాట్లాడుతూ,గత ఏడాది ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలకు దక్కిన విజయాన్ని జూన్ నెలలోనే దీపావళి వచ్చిందన్నట్లుగా పేర్కొన్నారు. .ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ప్రమోద్ కుమార్,విద్యుత్ శాఖ అధికారులు, సచివాలయ సిబ్బంది,టిడిపి పట్టణ అధ్యక్షులు పరిసే సుధాకర,బీజేపీ పట్టణ అధ్యక్షులు చంద్ర,రూరల్ అధ్యక్షులు చంద్ర, సీడ్స్ డైరెక్టర్ కమతం కాటమయ్య,ఎన్డీఏ కూటమి నాయకులు, మహిళా నాయకురాలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కంటి జబ్బులపై జాగ్రత్తలు తీసుకోవాలి

ప్రజాభూమి, హిందూపురం టౌన్




కంటికి సంబంధించిన జబ్బుల పట్ల నిర్లక్ష్యం చేయకుండా ఎప్పటికప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ట్రినిటీ సర్వీసెస్ సంస్థ అధ్యక్షులు డాక్టర్ కుమార్ రాజా, కార్యదర్శి ఉషారాణిలు సూచించారు. శనివారం పట్టణంలోని మహాత్మా గాంధీ మున్సిపల్ ఉన్నత పాఠశాల ఆవరణలో సంబంధిత సంస్థ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా బెంగళూరుకు చెందిన శంకర్ కంటి ఆసుపత్రి వైద్యులు ధనుశ్రీ, అంజలిలు కంటి జబ్బులతో బాధపడుతున్న బాధితులకు వైద్య పరీక్షలు నిర్వహిం చారు. ఇందులో భాగంగా 540 మందికి వైద్య పరీక్షలు నిర్వహించగా అందులో 210 మందికి కంటి ఆపరేషన్లు అవసరం ఉన్నట్లు వైద్యులు నిర్ధారించారు. వీరందరికీ బెంగుళూరులోని శంకర్ నేత్రాలయలో ఉచితంగా ఆపరేషన్లు నిర్వహించడంతో పాటు అవసరమైన మందులు, కంటి అద్దాలను ఉచితంగా అందచేయడం జరుగుతుందన్నారు. అనంతరం వైద్యులు మాట్లాడుతూ, కంటి జబ్బులు వచ్చిన వెంటనే వాటి పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించకుండా ఎప్పటికప్పుడు వైద్యులను సంప్రదించి తగిన చికిత్సలు చేయించుకోవాలన్నారు. మానవ శరీరంలో కంటి భాగం ఎంతో సున్నితమైందన్నారు. ఇందులో భాగంగా కంటి జబ్బులపై సూచనలు అందజేశారు. అనంతరం గత నెల శస్త్ర చికిత్సలను చేసిన వారికి ఉచితంగా కంటి అద్దాలను పంపిణీ చేశారు. కంటి వైద్య శిబిరానికి వచ్చిన రో గులకు జీఆర్ రమేష్, కల్లూరు ప్రభులు ఆహార పొట్లాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వాలంటీర్ నరసింహా మూర్తి, రహంతుల్లా, క్యాంప్ ఇన్చార్జ్ శివ ప్రకాష్, శంకర్ కంటి ఆసుపత్రి వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## తాగునీటి కోసం ఖాళీ బిందెలతో ప్రదర్శన

ప్రజాభూమి, బుట్టాయగూడెం



మండలంలోని రెడ్డి గణపవరం పంచాయతీ శివారు వీరభద్రపురంలో గత మూడు రోజులుగా తాగునీరు సరఫరా లేకపోవడంతో మహిళలు ఖాళీ బిందెలతో నిరసన ప్రదర్శనకు దిగారు. ఈ సందర్భంగా కెవిపిఎస్ ఏలూరు జిల్లా కార్యదర్శి, రెడ్డి గణపవరం మాజీ ఎంపీటీసీ ఎ.ఫ్రాన్సిస్ మాట్లాడుతూ రెడ్డి గణపవరం సచివాలయ పరిధిలో తరచుగా మోటార్లు కాలిపోయి తాగునీటికి ఇబ్బంది కలుగుతుందని చెప్పారు. మోటార్లను రిపేర్ చేయించేందుకు రెగ్యులర్ కార్యదర్శి లేకపోవడం వల్ల పంచాయతీలో మంచినీటి సమస్య ఏర్పడుతుందని వివరించారు. వ్యవసాయ కూలీలు పనులు కెళ్ళి ఇళ్ళకి వచ్చే సమయానికి తాగునీళ్లు లేక పోవటంతో పేదలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. మూడు రోజులుగా మంచినీళ్లు లేక తీవ్ర ఇబ్బంది పడుతున్న ప్రజలు వీరభద్రపురం బస్టాండ్ సెంటర్లో ఖాళీ బిందెలతో నిరసన ప్రదర్శనకు దిగారని చెప్పారు. సచివాల అధికారుల నిర్లక్ష్యం వల్ల ప్రజలు నీళ్లు లేక ఇబ్బంది పడుతున్నారని ఆరోపించారు. ఈకార్యక్రమంలో నేలపాల ఆటలమ్మ ,సుజాత, సరోజినీ, వీరమ్మ, వెంకట్, మారయ్య, రమణ, సీతయ్య, సుబ్బారావు, తదితరులు పాల్గొన్నారు

## సుపరిపాలన తొలి అడుగు డోర్ టు డోర్ క్యాంపెయిన్ బాధ్యతగా పూర్తి చేయాలి

ప్రజాభూమి, బుట్టాయగూడెం.



కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సుపరిపాలన తొలి అడుగు, డోర్ టు డోర్ క్యాంపయిన్ ను బాధ్యతగా పూర్తి చేయాలని మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు మొగపర్తి సోంబాబు అన్నారు. మండలంలోని బుసరాజు పల్లి టిడిపి నియోజకవర్గం క్యాంప్ కార్యాలయంలో శనివారం మండల టిడిపి సమావేశం మొగపర్తి సోంబాబు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం డోర్ టు డోర్ క్యాంపనింగ్ లో భాగంగా బుట్టాయగూడెం మండలంలో రెండు క్లస్టర్లు గాను 6 వ క్లస్టర్ 5627 గృహాలకు గాను 2290, 7 వ క్లస్టర్ 8339 గృహాలకు గాను 3851 గృహాలు డోర్ టు డోర్ క్యాంపెనింగ్ నిర్వహించడం పూర్తయినట్లు తెలిపారు.

కావున మిగతా బూత్ ఇంచార్జ్, యూనిట్ ఇంచార్జ్ లు బాధ్యత తీసుకుని డోర్ టు డోర్ క్యాంపెయిన్ లో కూటమి ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు గురించి ప్రజలకు వివరించి, ప్రజా సమస్యలను ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, మంత్రి లోకేష్ , పోలవరం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ బొరగం శ్రీనివాసులు దృష్టికి తీసుకురావాలని సూచించారు. మండల సమావేశంలో కార్యకర్తలు, నాయకులతో కలిసి టిడిపి మండల అధ్యక్షుడు సోంబాబు వివిధ సమస్యలపై చర్చించారు.ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి యాంత్రప్రగడ శ్రీనివాసరావు, జిల్లా రైతు కార్యదర్శి గద్దె అబ్బులు, యూనిట్ ఇన్చార్జ్ ఆలపాటి ఫణికిషోర్, పార్టీ నేతలు మడకం కనపరాజు, మొడియం సింగరాజు, మనెల్లి బాలు, మానికల శ్రీను, సుంకర వెంకట్రావు, వరక కృష్ణంరాజు, వానపల్లి నాగరాజు, గంద్రాల జాన్, చిలకమూడి సుధాకర్, పుసులూరి అచ్యుతరావు, పుసులూరి శ్రీనివాసరావు, బొబ్బర ఎలిషా, పఠాన్ రసూల్ ఖాన్, ఆంద్రు శ్యాం, పాయం అరుణ్, తదితరులు పాల్గొన్నారు.

## పునరావాస కాలనీలో వసతులు కలి పిస్తాం.తరలి వెళ్ళండి.

### ముంపు బాధితులకు అధికారుల సూచన.





ప్రజాభూమి, వేలేరుపాడు

గోదావరి వరద ముంచుకొస్తుండటంతో ముంపు గ్రామాల ప్రజలను పునరావాస కాలనీలకు తరలించేందుకు అధికారులు రంగ ప్రవేశం చేశారు. ఈ సందర్భంగా శనివారం మండల ప్రత్యేక అధికారి విజయరాజు ,ఆర్డీవో ఎంవి రమణ ,తాసిల్దార్ డి వి సత్యనారాయణ లు స్థానిక తాసిల్దార్ కార్యాలయంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ముఖ్యంగా రేపాక గుమ్ము గ్రామస్తులతో సంప్రదింపులు జరిపి తాడువాయి పునరావాస కాలనీలో మీకు కేటాయించిన గృహాలకు తరలి వెళ్లాలని, అక్కడ ఏ విధమైన అసౌకర్యాలు లేకుండా చూస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ విషయంపై ఇప్పటికే సంబంధిత శాఖల అధికారులకు ఆదేశాలు జారీ చేయడం జరిగిందన్నారు. కనుక ఏ ఒక్క నిర్వాసితుడు అధైర్య పడవద్దని ,ఈ సందర్భంగా అధికారులు బాది త ప్రజలకు హామీ ఇచ్చారు. అధికారుల హామీతో పునరావాస కాలనీలకు తరలి వెళ్లేందుకు ముంపు గ్రామాల ప్రజలు సంసిద్ధులై ఉన్నారు.

## ఎమ్మెల్యే సొంత సొమ్ములతో గ్రావెల్ రోడ్డు నిర్మాణం

ప్రజాభూమి, వి.ఆర్.పురం.





వరద బాధితుల కష్టాలను చూసిన రంపచోడవరం నియోజకవర్గ ఎమ్మెల్యే మిరియాల సిరిషాదేవి, భాస్కర్ దంపతులు వారి సొంత డబ్బులతో రాజుపేట కాలనీ గ్రామ ప్రజలు, వరదల సమయంలో సురక్షిత ప్రాంతానికి చేరుకోవటానికి నానా అవస్తలు పడుతున్న విషయం తెలుసుకున్న వారు శనివారం టీడీపీ మండల నాయకులు ద్వారా గ్రావెల్ రోడ్డు నిర్మాణంను చేశారు. ఈ రోడ్డు ద్వారా సుమారు 500 నుంచి 600 కుటుంబాలకు వరదల సమయంలో రహదారి సౌకర్యం కల్పించినట్లు అయినది ప్రజలకు ఇది చాలా ఉపయోగకరమైన రహదారి ఇటువంటి కార్యక్రమాన్ని వరదలకు ముందుచూపుతో వ్యవహరించిన తీరు ప్రజలు ఎమ్మెల్యే దంపతులను హర్షిస్తున్నారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## లైంగిక వేధింపుల కేసులో దోషులను కఠినంగా శిక్షించాలి: ఐద్వా నిరసన ప్రదర్శన



ప్రజాభూమి, సామర్లకోట,

కాకినాడ రంగరాయ మెడికల్ కళాశాలలో పారామెడికల్ విద్యార్థినిలపై లైంగిక వేధింపులకు పాల్పడిన కేసులదోషులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ శనివారంసామర్లకోట అమ్మానమ్మ నాయుడు కాలనీలో ఐద్వా ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా ఐద్వా నాయకులు మాట్లాడుతూ బాలికలు మహిళలు పని ప్రదేశాల్లో మహిళలు ఈ మధ్యకాలంలో మరి ముఖ్యంగా లైంగిక వేధింపులకు గురి అవుతున్నారన్నారు. కాకినాడ రంగరాయ మెడికల్ కాలేజ్ పారామెడికల్ విద్యార్థులపై లైంగిక వేధింపులకు పాల్పడ్డ వారి ని కఠినంగా శిక్షించాలని ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి కే వరలక్ష్మి డిమాండ్ చేశారు. దిశా చట్టాలు లాంటివి ఎన్ని వచ్చినా వేదింపులు పెరుగుతూనే ఉన్నాయని, కానీ తగ్గడం లేదు ఫాస్ట్ ట్రాక్ కోర్ట్ లు ఏర్పాటు చేసి సత్వరమే దోషులను శిక్షించాలని సిఐటియు నాయకురాలు టీ నాగమణి డిమాండ్ చేశారు .ఈ కార్యక్రమంలో టి సూర్య కళ, సిహెచ్ రాజులమ్మ, ఐద్వా స్థానిక కమిటీ సభ్యులు సూర్యకళ, ఐ. దుర్గ ,కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ఏలూరు పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలోని నిరుద్యోగ యువతీ, యువకులకు సువర్ణావకాశం..

**ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళా..**

**జులై 14న ఏలూరు సి.ఆర్.రెడ్డి ఇంజనీరింగ్ కళాశాల ఆవరణలో ఉదయం 9.30**

ప్రజాభూమి ఏలూరు ప్రతినిధి



ఏలూరు పార్లమెంట్ సభ్యులు పుట్టా మహేష్ కుమార్ ఆధ్వర్యంలో జూలై 14న మెగా జాబ్ మేళా నిర్వహణకు ఏర్పాట్లు పూర్తి చేశారు. ఈ మేరకు ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ కార్యాలయం శనివారం పత్రికా ప్రకటన విడుదల చేసింది . ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ద్వారా జులై 14న ఉదయం 9.30 గంటల నుంచి ఏలూరు సి.ఆర్.రెడ్డి ఇంజనీరింగ్ కళాశాల ఆవరణలో మెగా జాబ్ మేళా జరుగుతుంది. ఈ జాబ్ మేళాకు 39కి పైగా కంపెనీలకు సంబంధించిన ప్రతినిధులు హాజరై 3 వేల మందిని అర్హత ప్రామాణికంగా పదో తరగతి, ఇంటర్, ఐటిఐ, డిగ్రీ, బిఫార్మసీ, ఎంఫార్మసీ, బిటెక్, తదితర కోర్సులు పూర్తి చేసిన వారిని ఆయా ఉద్యోగాలకు ఎంపిక చేస్తారు. కావున అర్హత గల అభ్యర్థులందరూ ఈ జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలని ఎంపీ సూచించారు. జాబ్ మేళాకు హాజరయ్యే అభ్యర్థులు ముందుగా ఆన్ లైన్లో రిజిస్ట్రేషన్ లింకు https://naipunyam. ap.gov.in/user-registration లో తమ వివరాలు నమోదు చేసుకోవాలని పేర్కొన్నారు. అభ్యర్థులు తప్పనిసరిగా ఫార్మల్ డ్రెస్ లో రెస్యూమ్ తీసుకొని హాజరుకావాలని సూచించారు. పూర్తి వివరాలకు 9493482414, 8978524022, 8143549464, 9618194377, 9885519299. నంబర్లలో సంప్రదించాలని తెలిపారు.

## దివంగత మాజీ ఎమ్మెల్యే బడేటి బుజ్జి ప్రజా సేవ చేసి చెరగని ముద్ర వేశారు : ఎమ్మెల్యే బడేటి చంటి

ప్రజాభూమి ఏలూరు ప్రతినిధి





.ఏలూరు నియోజకవర్గ చరిత్రలో తనదైన శైలిలో ప్రజా సేవ చేసి చెరగని ముద్ర వేసుకున్న మాజీ ఎమ్మెల్యే దివంగత బడేటి బుజ్జి ప్రజల హృదయాల్లో సుస్థిర స్థానాన్ని సంపాదించుకున్నారని ఎమ్మెల్యే బడేటి చంటి పేర్కొన్నారు. శనివారం పవర్పేటలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బుజ్జి 61వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బడేటి బుజ్జి విగ్రహానికి పూలమాలలు వేసి, అభిమానులతో కలిసి కేక్ కట్ చేసి నివాళు లర్పించారు. అనంతరం మాట్లాడిన ఎమ్మెల్యే చంటి, తాను రాజకీయాల్లోకి రావడానికి తన తండ్రి బడేటి శ్రీహరిరావు, అన్న బుజ్జి ఆశయాలే ప్రేరణగా నిలిచాయని తెలిపారు.గత ఒక సంవత్సరం కాలంలోనే సీఎం సహాయ నిధి ద్వారా రూ.2.40 కోట్లకు పైగా పేదలకు అందజేయడం ఎంతో ఆత్మసంతృప్తిని కలిగించిందని పేర్కొన్నారు.ఈ సందర్భంగా పలు సేవా కార్యక్రమాల్లో భాగంగా 22 మందికి ?14,94,000 విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులు, ఇద్దరికి తోపుడు బండ్లు, నలుగురికి వీల్ చైర్లు, ఇద్దరికి కుట్టుమిషన్లు, ఇద్దరికి చెవిటి యంత్రాలు, ట్రై సైకిళ్లు, ఒకరికి ల్యాప్‌టాప్, వైద్యం నిమిత్తం ?10,000 సహాయం అందించడంతో పాటు 250 మంది జూనియర్ కళాశాల విద్యార్థులకు యూనిఫామ్‌లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మాలల ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ దాసరి ఆంజనేయులు, నగర టీడీపీ అధ్యక్షులు చోడే వెంకటరత్నం, ఈడా చైర్మన్ పెద్దిబోయిన శివప్రసాద్, ఏఎంసీ చైర్మన్ మామిళ్ళపల్లి పార్థసారధి, డిప్యూటీ మేయర్లు వందనాల దుర్గాభవాని, పప్పు ఉమామహేశ్వరరావు, మున్సిపల్ మాజీ చైర్మన్ ఉప్పాల జగదీష్ బాబు, కోఆప్షన్ సభ్యులు ఎస్ఎంఆర్ పెదబాబు, సీనియర్ నాయకులు చల్లా వెంకట సత్యవరప్రసాదరావు, ఈతకోట శ్రీనివాసరావు, బెల్లపుకొండ కిషోర్, పాలడుగు రాజేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## దోమల నివారణ చర్యలు చేపట్టండి: ప్రగతిశీల మహిళా సంఘం డిమాండ్

ప్రజాభూమి ,వేలేరుపాడు



ఏజెన్సీ గ్రామాలలో దోమల నివారణ చర్యలు యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలని ప్రగతిశీల మహిళా సంఘం జిల్లా కార్యదర్శి ఎస్కె మున్ని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం మద్దిగట్లలో సోడే విజయ అధ్యక్షతన జరిగిన సమావేశంలో మున్ని మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా ఏజెన్సీ మండలాల్లో దోమల నివారణ చర్యలు చేపట్టటం లేదని ఆరోపించారు. ఏదన్నా వ్యాధులు ప్రభలాయి అన్నప్పుడు ఆ గ్రామాలలో నామమాత్రంగా కొట్టి చేతులు దులుపుకుంటున్నారని ఆరోపణలో పేర్కొన్నారు. ఇప్పటికే గ్రామాల్లో విష జ్వరాలు బారిన ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఆమె పేర్కొన్నారు. ప్రభుత్వ వైద్యంలో అరసత్వం వహించకుండా ఖాళీ పోస్టులు భర్తీ చేసి ప్రజలకు ప్రభుత్వ వైద్యాన్ని చేరో చేయాలని ఆమె డిమాండ్ చేశారు. నాయకురాళ్ళు కట్టం రత్తమ్మ, కారం సత్యవతి, మడిది కన్నమ్మ, తోడం సీత, గడ్డల రమణ తదితరులు పాల్గొన్నారు.సిపిఐ ఎంఎల్ ప్రజా పంథా అనుబంధ, ప్రగతిశీల మహిళా సంఘం( పి ఓ డబ్ల్యు) ఏలూరు జిల్లా కమిటీ సమావేశం ఈరోజు జూలై 12న, వేలేరు పాడు మండలం మద్ది గట్ల లో పి ఓ డబ్ల్యు జిల్లా అధ్యక్షురాలు సోడే విజయ అధ్యక్షతన జరిగినది. ఈ సమావేశంలో ప్రగశీల మహిళా సంఘం (పి ఓ డబ్ల్యు) ఏలూరు జిల్లా కమిటీ కార్యదర్శి మున్ని మాట్లాడుతూ, వేలేరుపాడు కుక్కునూరు, జీలుగుమిల్లి, బుట్టాయిగూడెం తదితర ఏజెన్సీ మండలాల గ్రామాలలో దోమల నిర్మూలనకుదోమల మందుఅనేక ఏండ్ల నుండి కొట్ట టం లేదని, సమస్య వచ్చినప్పుడు ఒకటి, రెండు చోట్ల మందు కొట్టి చేతులు దులుపుకుంటున్నారని, ప్రతి సం.. రం.. మే, జూన్ నెలల్లో మలేరియా శాఖ వారు విధిగా మందు కొట్టాలిసి ఉండగా నిర్లక్ష్య వైఖరితో ఉన్నారని అన్నారు. జిల్లాకలెక్టర్, శాఖా ఉన్నతాది కారులు వెంటనే దోమల మందు కొట్ట టానికి తగు చర్యలు తీసుకోవాలని అన్నారు. అనేక గ్రామాలలో ఫ్లూ, టైఫాయిడ్ జ్వరాలతో అనేక ఇబ్బందులు పడుతున్నారని, మలేరియా జ్వరాలకు టాబ్లెట్లు ఇవ్వడం వరకు పరిమితం కాకుండా వైద్య ఆరోగ్య మలేరియా శాఖ జిల్లా వ్యాపితం గా అన్ని ప్రాథమిక కేంద్రాలలో, హెల్త్ క్యాంపు లలో రోగులకు మలేరియా నిరోధక ఇంజక్షన్ లు ఇవ్వాలని , హాస్పిటల్లో ఖాళీగా ఉన్న అన్ని రకాల పోస్టులు భర్తీ చేయాలని, ప్రస్తుతం గోదావరి వరదల సమయంలో పునరావాసకేంద్రాలలో వెళ్లిన నిర్వాసితులకు అన్ని గ్రామాలలో హెల్త్ క్యాంపులు ఏర్పాటు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పి ఓ డబ్ల్యు, జిల్లా నాయకురాలు, నార్లవరం ఎంపిటీసీ కట్టం రత్తమ్మ,కారం సత్యవతి, మడివి కన్నమ్మ, తొడం సీత, గడ్డల రమణ,రమణ తదితరులు పాల్గొన్నారు.

## గ్యాస్ సబ్సిడీ విషయంలో వినియోగ దారులకు అపోహలు తొలగించాలి

**శనివారం గ్యాస్ ఏజెన్సీల నిర్వాహకులతో సమావేశం**

**సబ్సిడీ వివరాలు 95523 00009 వాట్సప్ గవర్నెన్స్ లో**

**- ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్**

ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం



దీపం – 2 పథకంలోని గ్యాస్ సబ్సిడీ విషయంలో వినియోగ దారులకు ఉన్న అపోహలను తొలగించాలన్నారు.

రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) రెవెన్యూ అధికారులు, గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకులతో శనివారం తన కార్యాలయం లో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాసు నగరంలోని 12 గ్యాస్ ఏజెన్సీల నిర్వాహకులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రస్తుతం తాము నిర్వహిస్తున్న సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం ద్వారా ప్రజలకు మధ్యకు తాము వెళుతుండగా ప్రధానంగా ఈ గ్యాస్ సబ్సిడీ విషయంపైనే ఎక్కువగా మహిళలు ఫిర్యాదులు చేస్తున్నా రన్నారు. ఈ సబ్సిడీ విషయంలో ఉన్న విధి విధానాలు, నియమ నిబంధనలను వినియోగదారు లకు వివరించాలని గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకులకు ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ సూచించారు. కాగా అర్హత ఉన్న వినియోగదారులకు వారి ఖాతాల్లోనే సబ్సిడీ సొమ్ము జమ అవుతోందని, అయితే కొందరికి మూడేసి బ్యాంకు ఖాతాలు ఉండడం వల్ల ఏ బ్యాంకు ఖాతాలో సబ్సిడీ సొమ్ము జమ అవుతుందో స్పష్టంగా తెలియకపోవడం వల్ల కొంతమంది వినియోగ దారులు ఇబ్బంది పడుతున్నారని గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకులు ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ వారి దృష్టికి తీసుకుని వచ్చారు. అలాగే సొంత ఇల్లు కలిగి ఉండడం వల్ల, విద్యుత్ బిల్లులు ఎక్కువగా రావడం వల్ల, ఆదాయపు పన్ను చెల్లించడం వల్ల మరి కొంతమందికి గ్యాస్ సబ్సిడీ సొమ్ము రావడం లేదని ఆయన దృష్టికి తీసుకువచ్చారు. అయితే గ్యాస్ సబ్సిడీ సొమ్ము జమ అయిందో లేదో వాట్సాప్ గవర్నెన్స్ (95523 00009) ద్వారా తెలుసుకోవచ్చని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ గ్యాస్ వినియోగదారులకు సూచించారు. ఈ సబ్సిడీ విషయంలో వినియోగదారులకు ఉన్న అపోహలను తొలగించాలని, నియమ నింధనలు వారికి తెలిసేలా ప్రచారం చేయాలని, అలాగే గ్యాస్ ఏజెన్సీల వద్ద ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలని గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకులకు ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ సూచించారు.

## బాండు పొగాకు కంపెనీ కి మేము వ్యతిరేఖం కాదు :(వైసీపీ మండల కమిటీ).

ప్రజాభూమి, వి.ఆర్.పురం.



గాడ్ ఫ్రే పిలిప్స్ బాండు పొగాకు కంపెనీ కి మేము వ్యతిరేఖం కాదు అని మండల వైసీపీ నాయకులు స్పష్టం చేశారు. వై ఎస్ ఆర్ సి పి మండల అధ్యక్షులు మాదిరెడ్డి సత్తిబాబు అధ్యక్షతన మండల కమిటి సమావేశంను శనివారం రేఖపల్లి వద్ద నిర్వహించారు. ఈ సందర్భంగా జీడిగుప్ప మాజీ సర్పంచ్ వైసీపీ మాజీ మండల కన్వీనర్ పొడియం గోపాల్ రావు మాట్లాడుతూ బాండు పుగాకు కంపెనీ ఉండటం వలన గత రెండు సంవత్సరాల నుంచి చిన్న సన్నకారు రైతులు పుగాకు వ్యవసాయం పై మక్కువ చూపుతున్నారని, గుప్ప, బోరు, చెలకలు, చేలు కూడా పుగాకు పండించారాని, పండిన పంటను బాండు అగ్రిమెంట్ చేసిన రైతుల పంట మొత్తం కొన్నారని, కానీ కంపెనీ వారు పుగాకు కొనే టైం కి కొన్ని రూల్స్ పెట్టి రైతులను ఇబ్బంది పెట్టింది వస్తామని, ముందు గెల కోత అన్నారని కోసి చెక్కులు తొక్కిన తరువాత రెల్లాలని రైతులను కొంత మేర ఇబ్బంది పెట్టారని, అయినప్పటికీ పుగాకు పండించిన రైతుల పుగాకు కొన్నారని భారీగా లాభాలు రాకపోయిన నష్టాలు మాత్రం రాలేదని వారన్నారు. ఇంకో విష్యమేమిటంటే బాండు గాడ్ ఫ్రే పిలిప్స్ కంపెనీ పుగాకు లేని రోజులలో రాజమండ్రి సైడ్ నుంచి పుగాకు కొనే షావుకార్లు వచ్చి లక్షల విలువ చేసే పుగాకు ను కేవలం వంద, ఐదువందాలు, అడ్వాన్స్ గా ఇచ్చి పుగాకు పట్టుకెళ్లేవారని, గత్యంతరం లేక వాళ్ళకి పుగాకు ఇచ్చేవారని వారన్నారు. పుగాకు అమ్మిన రైతులకి కొన్ని ఇబ్బందులు వచ్చేవని, కొంత డబ్బులు కూడా ఇచ్చేవారు కాదని, కానీ బాండు పుగాకు వారు మాత్రం రైతుల వద్ద నుంచి పుగాకు కొన్నా 4,5, రోజులకే మొత్తం డబ్బులు ఇచ్చారని వారన్నారు. కాబట్టి గాడ్ ఫ్రే పిలిప్స్ పుగాకు కంపినికి మేము వైసీపీ మండల పార్టిగా చిన్న, సన్నకారు, రైతుల తరుపున ఒకటే చెబుతున్నాం, ఈ సారైనా కంపెనీ వారు త్వరలో మండలంలో రైతులతో మీటింగ్ పెట్టి ఎలా పండిస్తే పుగాకు కొంటారు అనే విష్యాన్ని కంపెనీ విధి విధానాలు ముందు గానే చెప్పాలని, రైతులకి ఒకటి చెప్పి ఒకటి చేసి రైతులకు నష్టం కలిగే పని చెయ్యొద్దని, పుగాకు వేసిన ఏ ఒక్క రైతు కూడా నష్టపోకుండా చూడాలని వారన్నారు. పెట్టుబడులు ఎక్కువ అవుతున్నాయి పండిన పంటకు మంచిగా గిట్టుబాటు ధర ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి చిక్కాల బాలు, ఆర్ టి ఐ విభాగం జిల్లా అధ్యక్షులు బొడ్డు సత్యనారాయణ, సొసైటీ మాజీ వైస్ చైర్మన్, శ్రీరామగి దేవస్థానం చైర్మన్ రేవు బాలరాజు, రైతులు వడ్డాణపు చిన రాజారావు, పెట్టా రాజు, వార్డు సభ్యులు గూటలా ఫణింద్ర, ఎస్సి సెల్ నాయకులు చీమల కాంతారావు, మోడెమ్ నరేష్ పాల్గొన్నారు..

# నిర్వాసితులకు అధికారులు అందుబాటులో ఉండాలి

ప్రజాభూమి, వి.ఆర్.పురం.



వరదలు సంభవించినప్పుడు అధికారులు అప్రమత్తంగా ఉంటూ నిర్వాసితులకు అందుబాటులో ఉండాలని, ఎప్పటి కప్పుడు డివిజన్, జిల్లా కేంద్రాలకు సమాచారం అందించాలని, చింతూరు ఐటిడిఎ పీఓ అపూర్వ భరత్ అన్నారు. గోదావరి వరద విపత్తులో భాగంగా శనివారం పీవో మండలంలోని రేఖపల్లి ప్రభుత్వ వైద్యశాల, అలాగే రేఖపల్లిలోని పునరావాస కేంద్రాలను, బియ్యం నిల్వఉంచిన జిసిసి గుడాంను, అన్నవరం గ్రామం వద్ద గల కల్వర్ట్ ను, తుష్టివారిగూడెం, చింతరేగుపల్లి గ్రామాల వద్ద రహదారుల పైకి వరదనీరు చేరుకొనే ప్రదేశాలను, పెదమట్టపల్లి గ్రామం వద్ద గల ఆరోగ్య ఉపకేంద్రంను పీవో పరిశీలించారు.

# కొమరం భీం విగ్రహాన్ని ధ్వంసం చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి

ప్రజాభూమి, వి.ఆర్.పురం.



కూనవరం మండలం కోతుల గుట్ట గ్రామంలో ఉన్నటువంటి స్వతంత్ర పోరాట యోధుడు ఆదివాసీల ముద్దుబిడ్డ ఆదివాసీల ఆరాధ్య దైవం అయినటువంటి కొమరం భీం విగ్రహాన్ని ధ్వంసం చేయడం సిగ్గుచేటని, విగ్రహాని ధ్వంసం చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, ఆదివాసి గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి పులి సంతోష్ కుమార్ అన్నారు. ఆదివాసీల మనుగడకు పోరాటాలకు ఆయన ఓ మూల స్తంభం అని అటువంటి మహానుభావుడు విగ్రహాన్ని ధ్వంసం చేయడం సరికాదని ఈ సంఘటనపై పూర్తిస్థాయిలో విచారణ చేపట్టి దోషులను గుర్తించి వారి పై వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. బ్రిటిష్ కాలంలో ఆదివాసీల హక్కుల కోసం ఎన్నో పోరాటాలు చేసి మా ఆదివాసుల గుండెల్లో నిలిచిన వారి విగ్రహాలను ధ్వంసం చేస్తామంటే చూస్తూ ఊరుకోమని తగిన మూల్యం చెల్లించుకోవలసి వస్తుందని హెచ్చరించారు.

# అమెరికాలో ఉన్నత విద్యను అభ్యసిస్తూ స్వగ్రామానికి చేరిన ప్రత్తిపాడు ఎమ్మెల్యే కుమారుడు సాయి తరిషిత్

## ఘన స్వాగతం పలికిన ఎన్డీఏ నాయకులు కార్యకర్తలు

ప్రజా భూమి ప్రతినిధి ప్రత్తిపాడు




అమెరికా లో ఉన్నత విద్యను అభ్యసిస్తున్న దివంగత నేత స్వర్గీయ వరుపుల రాజా ఎమ్మెల్యే సత్య ప్రభ ల ముద్దుల తనయుడు సాయి తర్షిత్ శనివారం తన స్వగ్రామం అయిన ప్రత్తిపాడు మండలం పెద శంకర్ల పూడి వచ్చారు. .తమ యువ నాయకులు సాయి తర్సిత్ కి రాజమండ్రి విమానాశ్రయం వద్ద టీడీపీ శ్రేణులు ఘన స్వాగతం పలికారు. అనంతరం కార్లలో ర్యాలీ గా పెద శంకర్ల పూడి చేరుకొన్నారు. యువ నాయకులు రాకతో స్వగ్రామంలో అంతా పండగ వాతావరణం తో సందడి నెలకొంది. స్వగ్రామంలో పెద్ద సంఖ్యలో వరుపుల అభిమానులు ఇంటివద్ద వారికి స్వాగతం పలికారు. గత ఎన్నికలలో తన తల్లి వరుపుల సత్య ప్రభ పోటీ చేస్తుండగా తనయుడు సాయి తర్షిత్ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఎన్నికల లెక్కింపు అనంతరం తన తల్లి ప్రత్తిపాడు నియోజకవర్గానికి శాసనసభ్యురాలుగా అత్యధిక మెజార్టీ సాధించి గెలుపొందిన సందర్భంగా ఆమెకి శుభాకాంక్షలు తెలిపిన అనంతరం అమెరికాలో ఉన్నత చదువులకు ఆయన వెళ్లి పోయారు. అనంతరం చాలా కాలానికి తన తల్లిని కుటుంబాన్ని చూసేందుకు తిరిగి శనివారం విచ్చేసిన సందర్భంగా ప్రత్తిపాడు నియోజకవర్గానికి చెందిన పలు గ్రామాలకు చెందిన టిడిపి నాయకులు కార్యకర్తలే కాకుండాఎన్డీఏ కూటమి నాయకులు కూడా కార్యకర్తలు పెద్ద సంఖ్యలో వారు నివాసముంటున్న పెద్ద శంకర్ల పూడి కి వచ్చి ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. ఇటీవల కాలంలో తన తల్లి ఎమ్మెల్యే సత్య ప్రభ అనారోగ్యంతో ఆసుపత్రిలో చేరి అనంతరం సంపూర్ణ ఆరోగ్యంతో తిరిగి వచ్చిన అనంతరం తాను తన తల్లిని చూసేందుకు వచ్చానని సాయి తర్షిత్ ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే సత్యప్రభ తో పాటుగా ఎన్ డి ఎ కూటమి శ్రేణులు రాజమండ్రి పెద్దశంకర్లపూడి తరలివచ్చి ఆయనకు ఘన స్వాగతం పలికారు.

# ఉగ్రవాదుల్లా పేట్రేగిపోతున్నారు

## వైసీపీ నాయకులపై మంత్రి సవిత ఆగ్రహం

ప్రజాభూమి ప్రతినిధి,పెనుకొండ/సత్యసాయి



: ఉగ్రవాదుల్లా వైసీపీ నాయకులు పెట్రేగిపోతున్నారని, ఆ పార్టీ కార్యకర్తలకు నరకండి, చంపండి అంటూ ప్రజలపైకి ఉసుకొల్పుతున్నారని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత మండిపడ్డారు. రేషన్ బియ్యం దోచేసి పేదల కడుపుకొట్టిన ఘనుడు పేర్ని నాని అని ఆగ్రహం వ్యక్తంచేశారు. పెనుకొండలోని క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మంత్రి సవిత మాట్లాడారు. అయిదేళ్ల పాటు పాలన సాగించిన వైసీపీ నాయకులు అధికారం శాశ్వతం కాదన్న సత్యాన్ని తెలుసుకోకుండా చట్టాలను, నిబంధనలను అతిక్రమించి అక్రమ సంపాదనకు పాల్పడ్డారని ఆరోపించారు. ఆనాటి అక్రమాలు బయటపడుతుండడంతో, వారి వెన్నులో చలిపుడుతోందని అన్నారు. చట్టం తన పని తాను చేసుకుపోతుంటే అక్రమాలకు పాల్పడిన వైసీపీ నాయకులు వణికిపోతున్నారు. జైలుకెళ్లాల్సి వస్తోందనే భయంతో కూటమి ప్రభుత్వంపైనా, అధికారులపైనా, ప్రజలపైనా కక్ష పెంచుకున్నారన్నారు. ఒక్కసారి ఛాన్స్ అంటూ కాళ్లావేళ్లా పడి అధికారంలోకి వచ్చిన తరవాత దోచుకోవడమే పనిగా పెట్టుకున్న వైసీపీని 11 సీట్లకే ప్రజలు పరిమితం చేశారన్నారు. దీంతో ఉగ్రవాదుల్లా పెట్రేగిపోతున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. రప్పా...రప్పా ...అని ఒకడు నరికేస్తామంటుంటే, చీకట్లో కన్నుకొడితే పని అయ్యిపోవాలి..అని మరొకడు అంటున్నాడని అన్నారు. చివరికి జగన్ కూడా రప్పా.... రప్పా...అని నరికితే తప్పు ఏముంది...? అని అంటున్నాడన్నారు. దళితుడైన సొంత పార్టీ కార్యకర్తను కారు కింద వేసి తొక్కించాడన్నారు. పేదల కడుపుకొట్టి రేషన్ బియ్యం దోచేసిన వైసీపీ నాయకుడు పేర్ని నాని కూడా నోరు పారేసుకుంటున్నాడని మంత్రి సవిత మండిపడ్డారు. పౌరసరఫరాల సంస్థకు అద్దెకు ఇచ్చిన గోదాములో నిల్వ ఉంచిన 4 వేల రేషన్ బియ్యం బస్తాలను పేర్ని నాని మాయం చేశాడని, ఇదే విషయమై కోర్టులో కూడా కేసు నడుస్తోందని తెలిపారు. మరో వైసీపీ నాయకుడు మహిళా ఎమ్మెల్యేను దూర్భాషలాడాడన్నారు. ఇలా పార్టీలోని నాయకులంతా తమ స్వార్థ రాజకీయాల కోసం వైసీపీ కార్యకర్తలను పావులా వాడుకుంటున్నారన్నారు. ఇటువంటి వ్యక్తుల మాటలు నమ్మితే నష్టపోయేది వైసీపీ కార్యకర్తలే హితవు పలికారు. వైసీపీ నాయకులు ఎంత రెచ్చగొట్టినా కూటమి నాయకులు, కార్యకర్తలు రెచ్చిపోబోమని, సంయమనంతో ఉంటామని, రాష్ట్రాభివృద్ధే తమ లక్ష్యమని వెల్లడించారు. ప్రజలు కూడా వారి మాటలను పట్టించుకునే పరిస్థితుల్లో లేరని మంత్రి సవిత స్పష్టంచేశారు.

# ఎన్టీఆర్ కు తక్షణమే భారతరత్న ప్రకటించాలి

## ఎన్టీఆర్ అభిమానులను విస్మరిస్తున్న టిడిపి నేతలు అఖిల భారత ఎన్టీఆర్ అభిమాన సంఘం ఆగ్రహం

ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ:




తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు కి తక్షణమే ప్రభుత్వం భారతరత్న ప్రకటించాలని అఖిల భారత ఎన్.టి.ఆర్. అభిమాన సంఘం, ఆంధ్రప్రదేశ్ డిమాండ్ చేసింది.

విజయవాడ మహానాడు రోడ్డు లోని కార్యాలయంలో అఖిల భారత ఎన్.టి.ఆర్. అభిమాన సంఘం ఉపాధ్యక్షులు వడ్డేల్లి సాంబశివరావు అధ్యక్షతన అఖిల భారత ఎన్.టి.ఆర్. అభిమాన సంఘం, ఆంధ్రప్రదేశ్ సమావేశం మన్నె సోమేశ్వరరావు నేతృత్వంలో శనివారం ఉదయం అభిమానులసమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం లోని శ్రీకాకుళం నుంచి చిత్తూరు జిల్లా వరకు గల ఉమ్మడి 13 జిల్లాల కు చెందిన అభిమానులు పలువురు హాజరయ్యారు. ప్రధానంగా తెలుగు దేశం వ్యవస్థాపకులైన ఎన్.టి. అభిమానులకు పార్టీలోనూ, ప్రభుత్వం లోనూ తగు ప్రాధాన్యత కల్పించాలని కోరారు. విజయవాడ విమానాశ్రయానికి ఎన్.టి.రామారావు విమానాశ్రయం గా పేరు పెట్టాలని సమావేశం కోరింది.

# ఏలేరు నీరు రాక నారుమల్లు వెయ్యక పిఠాపురం నియోజవర్గ రైతులు గగ్గోలు'

**మంత్రి పవన్ కళ్యాణ్ వెంటనే పిఠాపురం కి రావాలి**

**మంత్రి పవన్ జిల్లా కలెక్టర్ రైతులతో సమావేశం ఏర్పాటు చేయాలి**

**, ఈ నెల 16, 17 న జరిగే సిపిఐ కాకినాడ జిల్లా మహాసభలను జయప్రదం చేయండి**

ప్రజా భూమి ప్రతినిధి పిఠాపురం




కాకినాడ జిల్లాపిఠాపురం పిఠాపురం నియోజకవర్గంలో పిఠాపురం టౌన్ లోఉభయగోదావరి జిల్లాల్లో రైతులు ఇప్పటికే నారుమల్లు వేశారని కొన్ని ప్రాంతాల్లో ఉడ్పులు కూడా ఊడుస్తున్నారని కానీ పిఠాపురం నియోజకవర్గం 3 మండలాల్లో ఏలేరు కాలవ నీరు సరిపోవడంతో నీరు లేక నారుమల్లు ఎక్కడ వేయలేదని దీంతో రైతులు గగ్గోలు పెడుతున్నారని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తాటిపాక మధు విమర్శించారు శనివారం మధ్యాహ్నం నుండి సిపిఐ కాకినాడ జిల్లా మహాసభల జయప్రదం కోరుతూ పిఠాపురం పట్టణంలో ఇంటింటికి సిపిఐ ప్రచార కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా మధు మాట్లాడుతూ పిఠాపురం ఎమ్మెల్యేగా రాష్ట్రంలో పవర్ ఫుల్ డిప్యూటీ చీఫ్ మినిస్టర్ గా ఉన్న పవన్ కళ్యాణ్ పిఠాపురంలో రైతులకు న్యాయం చేయడంలో ఘోర వైఫల్యం చెందుతున్నారని మధు అన్నారు రైతు బాగుంటేనే దేశం మన ప్రాంతం బాగుంటుందని అలాంటిది రైతు మానసిక క్షోభ లో ఉన్నారని మంత్రి పవన్ కళ్యాణ్ వెంటనే పిఠాపురం వచ్చి ఇరిగేషన్ అధికారులు జిల్లా కలెక్టర్ రైతులతో సమావేశం నిర్వహించాలని పంటలకు పూర్తి నీరు అందించే విధంగా కృషి చేయాలని మధు అన్నారు ఈ నెల 16 17 తేదీలలో సామర్లకోటలో జరుగు సిపిఐ కాకినాడ జిల్లా ద్వితీయ మహాసభలను జయప్రదం చేయాలని మధు పిలుపునిచ్చారుఇంకా ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి కే బోడకొండ పట్టణ కార్యదర్శి శాఖ రామకృష్ణ నియోజకవర్గ కార్యదర్శి కేశవరపు అప్పలరాజు మహిళా సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ భవాని ప్రజానాట్యమండలి జిల్లా కన్వీనర్ మడగల రమణ అర్జున్ రావు ఏఐవైఎఫ్ జిల్లా నాయకులు ఎస్ సూరిబాబు తదితరులు పాల్గొన్నారు

# గ్రామంలో- సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే వర్మ

ప్రజా భూమి ప్రతినిధి పిఠాపురం



కాకినాడ జిల్లా పిఠాపురం నియోజకవర్గ యూత్ కొత్తపల్లి మండలం తెలుగుదేశం పార్టీమాజీ ఎమ్మెల్యే ఎస్ వి ఎస్ ఎన్ వర్మ మాట్లాడుతూ ప్రజల సమస్యలకి ప్రత్యక్ష పరిష్కారమే కూటమి ప్రభుత్వం లక్ష్యమని, ఈరోజు మూలపేట లో "సుపరిపాలనలో తొలి అడుగు" కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరించాం... ప్రజల ఆశయాలను తెలుసుకున్నాం ప్రజల కోసం జరిపే యాత్ర ఇది అని అన్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో అభివృద్ధిని తుంగలోకి తొక్కరని, కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం కొణిదెల పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో పిఠాపురం అభివృద్ధిలో నెంబర్ వన్ స్థానంలో ఉందని అన్నారు. ఎక్కడికి వెళ్లినా ప్రజలు కూటమి ప్రభుత్వంలో ఆనందంగా ఉన్నామని సంతోషం వ్యక్తం చేస్తున్నారని వర్మ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అనిశెట్టి సత్యానంద రెడ్డి, మాజీ %గ్రూజ% సభ్యులు బత్తుల చైతన్య రాజేష్, మేరుగు సూరిబాబు, కంబాల వెంకటరమణ, రాజారావు, నాగేశ్వర రావు, మహేశ్వర రావు, తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏడాది కాలంలో అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహిస్తుంది.

## ప్రతిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్య ప్రభ రాజా



ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం

ప్రత్తిపాడు నియోజకవర్గం ఏలేశ్వరం పట్టణంలో సుపరిపాలన తొలి అడుగు అనే కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ శనివారం పాల్గొన్నారు. ఆమెకు ఏలేశ్వరం పట్టణంలో ప్రజలు టిడిపి నాయకులు కూటమి శ్రేణులు ఘన స్వాగతం పలికారు. పట్టణములో పలు ప్రాంతాలలో ఆమె పర్యటించి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా సంవత్సరం కాలంలో నిర్వహించిన సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సత్యప్రభ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అభివృద్ధి కార్యక్రమాలను గూర్చి మాట్లాడారు. గత ప్రభుత్వంలో అస్తవ్యస్తంగా ఉన్న ఆర్ అండ్ బి రహదారులను యుద్ధ ప్రాతిపదికగా రిపేర్ వర్కులు చేయడం జరిగిందన్నారు. అంతేగాక ప్రత్తిపాడు నియోజకవర్గంలో ఉన్న ఏలేశ్వరం ప్రత్తిపాడు శంఖవరం రౌతులపూడి మండలాలలో ఉన్న గ్రామాలకు నూతనంగా రహదారుల నిర్మాణానికి కోట్లాది రూపాయలు మంజూరు చేయించాను అని తెలిపారు. అంతేకాక గ్రామాలలో లింక్ రోడ్లను కూడా నిర్మాణానికి లక్షలాది రూపాయలు ప్రభుత్వ నుండి మంజూరు చేయించానని వివరించారు. ఏలేశ్వరం మండలం రమణయ్యపేట నుండి జై అన్నవరం వరకు ఉన్న పది కిలోమీటర్ల ఆర్ అండ్ బి రహదారిని త్వరగా పూర్తిచేయాలని కోరుతూ తాను రాష్ట్ర ఆర్ఎంపీ శాఖ మంత్రి కి వినతి పత్రాన్ని అందించడం కూడా జరిగిందన్నారు. ఈ రహదారి వల్ల అల్లూరి సీతారామరాజు జిల్లాకి కాకినాడ జిల్లాలకు అనుసంధానంగా ఉన్న అనేక మండలాల్లో ఉన్న గిరిజనులకు వ్యాపారస్తులకు ఎంతో నష్టం కలుగుతుందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి కూడా తీసుకెళ్లడం జరిగిందన్నారు త్వరలోనే ఈ రహదారి నిర్మాణం పూర్తిచేసేందుకు కృషి చేస్తున్నానని ఆమె వివరించారు. అంతేకాక తల్లికి వందనం కార్యక్రమంలో కోట్లాది రూపాయలు రాష్ట్ర ప్రభుత్వం బిడ్డల విద్యాభివృద్ధికి తోడ్పడుతూ వారి బ్యాంకు ఖాతాల్లో జమ చేయడం జరిగిందన్నారు. అలాగే తల్లికి వందనం లో ఒక ఇంట్లో నలుగురు పిల్లలు ఉంటే వారికి ఒక్కొక్కరికి 15000 వంతెన 52,000 కూడా వారి బ్యాంకు ఎకౌంట్లో వేయడం జరిగిందని ఎమ్మెల్యే సత్యప్రభ తెలిపారు. ఈ సందర్భంగా లబ్ధిదారులతో సంతోషం పంచుకొని వారు ఏర్పాటు చేసిన కేకులను ఎమ్మెల్యే సత్య ప్రభ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ రాజా మున్సిపల్ కౌన్సిలర్ బొదిరెడ్డి గోపి . మూది నారాయణస్వామి మామిడి లలిత శ్రీనివాస్.బుగతా శ్రీను మరియు తెలుగుదేశం కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు



# నేటికి 2 లేదా 3 అడుగులు వరకు వరద తగ్గవచ్చు

ప్రజాభూమి, వి.ఆర్.పురం.



గోదావరి నది భద్రాచలం వద్ద శనివారం రాత్రి 7 గంటలకు 41.00 అడుగులు ఉన్నదనీ, అర్థ రాత్రి నుండి నెమ్మదిగా తగ్గుతూ రేపు అనగా ఆదివారం నాటికి 2 లేదా 3 అడుగులు వరకు తగ్గవచ్చు అని సి డబ్ల్యూ సి వారు అంచనా వేస్తున్నారనీ, ప్రస్తుతం రిజర్వాయర్ ల వద్ద నీట్టి మట్టం నిండుగా ఉన్నాయి, ఎగువ ప్రాంతాలలో ఈ నెల 18 వరకు వర్ష సూచన లేదని, సి డబ్ల్యూ సి వారు అంచనా వేశారు. ఈ వారంలో మనకు వరద ముప్పు ఉండకపోవచ్చు అని తెలిపినారు. ప్రస్తుతం గోదావరి బ్యాక్ వాటర్ వలన శబరి కొంచెం పెరిగి తరువాత తగ్గు ముఖం పడుతుంది అని తెలిపారు. అయిన కూడా లోతట్టు ప్రాంతాల్లోని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని చింతూరు ఐటీడీఏ పీవో అపూర్వ భరత్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమాచారం వరద తీవ్రత మరియు వర్షం తీవ్రతను బట్టి మారవచ్చునని, చింతూరు డివిజన్ లో ప్రస్తుతం కొండరాజు పేట నుండి టేకులబోర్ రోడ్డు, తుష్టివారి గూడెం టూ ఏ వి గూడెం రోడ్, కన్నయ్యిగూడెం టూ చింతరేగు పల్లి రోడ్, పోచవరం టూ ఇప్పురు రోడ్, బ్లాక్ అవటం జరిగినది అని, రెవెన్యూ సిబ్బంది వారు పేర్కొన్నారు. ఈ రోజు చింతూరు టూ వి ఆర్ పురం రోడ్ ప్రయాణం చేయక పోవటం మంచిదనీ, వరదల సమయంలో ఐటిడిఏ చింతూరు వారు వరదలకు సంబంధించిన బులిటెన్ విడుదల చేయటం జరుగుతుందనీ, వరదలకు సంబంధించి ఇతర రూమర్స్ నమ్మవద్దు అని పీవో పేర్కొన్నారు.



# విపత్తుల సమయంలో మనల్ని మనం ఎలా రక్షించు కోవాలో అందరికి తెలిసుండాలి

ప్రజాభూమి, వి.ఆర్.పురం.





ప్రకృతి వైపరీత్యాలు సంభవించి, తుఫానులు, వరదలు తదితర విపత్తుల సమయంలో మనల్ని మనం ఎలా రక్షించు కోవాలో అందరికి తెలిసుండాలని, తెలుసుకొని ఉంటే ప్రాణహాని జరగకుండా కాపాడుకోగలుగుతామని ఎన్ డి ఆర్ ఎఫ్ అసిస్టెంట్ కమాండెంట్ ఎం డి అస్లామ్ అన్నారు. రానున్న వరదల సమయంలో నిర్వాసిత ప్రజలను కాపాడేందుకు మండలానికి వచ్చిన 10వ బెటాలియన్ విజయవాడ ఎన్ డి ఆర్ ఎఫ్ బృందం శనివారం వడ్డీగూడెం పంచాయితీ ధర్మతాళ్లగూడెం గ్రామంలోని ప్రజలకు విపత్తుల సమయంలో మనల్ని ఎలా రక్షించుకోవాలి అనే అంశాల పై అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలో భాగంగా వారు మాట్లాడుతూ వరదల సమయంలో నీటిలో చిక్కుకున్న పరిస్థితుల్లో నీటిలో మునిగిపోకుండా ఓటర్ బాటిళ్ల ద్వారా, కొబ్బరి బొండాల ద్వారా, కాళీ టన్నుల ద్వారా ఎలా రక్షించుకోవాలో తెలిపారు. అదేవిధంగా వంటగదిలో గ్యాస్ లిక్ అయి మండుతున్న మంటలను ఎలా అదుపుచేయాలో చెప్పటమే కాకుండా, చేసి చూపించి, స్థానిక మహిళలతో కూడా మండుతున్న మంటలను అదుపుచేపించారు. అలాగే స్పృహ కోల్పోయి శ్వాస ఆడకుండా ఉన్న వ్యక్తికి ఎలా సిపిఆర్ చేయాలో చెపుతూ ఒక బొమ్మకు చేసి ప్రజలకు చూపించారు. తుఫానులు వచ్చినప్పుడు పిడుగులు పడుతున్నప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, చర్యలు, దెబ్బలు తగిలి రక్తం కారున్నప్పుడు ఎలా కట్లు కట్టుకోవాలి, తదితర అన్ని అంశాల పై స్థానిక గిరిజన ప్రజలకు అవగాహన కల్పించారు. ఎన్ డి ఆర్ ఎఫ్ ఇన్స్పెక్టర్ రిషిప్రకాష్, స్థానిక ఎస్ఐ సంతోష్ కుమార్, సర్పంచ్ సోడే నరసమ్మ, కార్యదర్శి ఏ వి వి రమణ, వీఆర్ఓ భవాని, ఎన్ డి ఆర్ ఎఫ్ బృందం స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## హమీద్ ను పరామర్శించిన మాజీ ప్రభుత్వ సలహాదారుడు నాగార్జున రెడ్డి

ప్రజాభూమి పోరుమామిళ్ల :



పోరుమామిళ్ల మండలం పోరుమామిళ్ల గ్రామం లోని మాజీ పంచాయతీ వార్డు మెంబర్ హమీద్ ఈమధ్య అనారోగ్యంతో హాస్పిటల్ కు పోయి ఇంటికి వచ్చిన సందర్భం మాజీ ప్రభుత్వ సలహాదారు పోతిరెడ్డి నాగార్జునరెడ్డి వారి ఇంటికి పోయి . ఆరోగ్యానికి పరిస్థితు పార్టీ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. చిన్ననాటి స్నేహితుడు క్లాస్మేట్ అని వారి కుటుంబ సభ్యులతో మాట్లాడడం జరిగింది. హమీద్ చిన్నప్పటినుంచి ఆపదలో ఉన్న వారికి తన చేతనైన సహాయం చేసేవారు మొదటి నుండి కాంగ్రెస్ పార్టీకి గట్టిగా పని చేశారు ఆ తర్వాత వైఎస్ఆర్ పార్టీలో చురుకైన నిజాయితీ కలిగిన నాయకుడుగా పని చేస్తున్నారని. ఈ కార్యక్రమంలో మరో చిన్ననాటి స్నేహితుడు పంచాయతీ వార్డు నెంబర్ హుస్సేన్ పీరా. నరసింహ. వెంకట్. పాల్గొన్నారు.

## ఆంధ్రప్రదేశ్ ను గ్లోబల్ ఎలక్ట్రిక్ విమాన తయారీ కేంద్రంగా అభివృద్ధి

### - రాష్ట్ర గిరిజన కోఆపరేటివ్ కార్పొరేషన్ డైరెక్టర్ మేదర రవికుమార్

ప్రజాభూమి, వేంపల్లె



ఆంధ్ర ప్రదేశ్ ను గ్లోబల్ ఎలక్ట్రిక్ విమాన తయారీ కేంద్రంగా అభివృద్ధి చేయాలన్న లక్ష్యంతో కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని రాష్ట్ర గిరిజన కోఆపరేటివ్ కార్పొరేషన్ డైరెక్టర్ మేదర రవికుమార్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో గత ప్రభుత్వంలో పడకేసిన నీటి ప్రాజెక్టుల పనులు, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత జోరందుకున్నాయని అన్నారు. హంద్రీ–నీవా ప్రాజెక్టు విషయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పట్టుదలగా ఉన్నారని, ప్రధాన కాలువ పై జీడిపల్లి జలాశయం నుండి పుంగనూరు బ్రాంచ్ కెనాల్ వరకు లైనింగ్ పనుల నిర్వహణ జరుగుతుందని అన్నారు. ఆంధ్రప్రదేశ్‌ను గ్లోబల్ ఎలక్ట్రిక్ విమాన తయారీ కేంద్రంగా అభివృద్ధి చేయాలన్న లక్ష్యంతో కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని పై ఏవియేషన్ సంస్థలే కాకుండా ఈప్లేన్ కంపెనీ, బ్లూజ్ ఏవియేషన్ మరియు మాగ్నమ్ వింగ్స్ వంటి ప్రముఖ ఈవిటాల్ సంస్థలు రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ఇది వరకే ప్రభుత్వంతో సంప్రదింపులు జరిపారని అన్నారు.

## నేడు ప్రముఖ చర్మవ్యాధి స్పెషలిస్ట్ వైద్య నిపుణులు రాక

ప్రజాభూమి, పులివెందుల

పులివెందుల పట్టణంలోని మెయిన్ బజార్ లో ఉన్నటువంటి స్థానిక ఫాతిమ మెడికల్స్ స్టోర్ నందు ఆదివారము(13వ తేదీ) ప్రముఖ చర్మవ్యాధి వైద్య నిపుణులు డాక్టర్ దీపక్ టోనీ రాజ్ రానున్నారు.ఈ ఉచిత వైద్య శిబిరం మధ్యాహ్నం 2 గంటల నుండి 6 గంటల వరకు ఏర్పాటు చేశా రు. కావున ఈ అవకాశాన్ని చర్మ వ్యాధి సమస్య ఉన్న ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని నిర్వాహకులు తెలిపారు.

## ఒంటిమిట్ట కడప చెన్నై జాతీయ రహదారిపై వాహనాలు తనిఖీ

### ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ తప్పనిసరిగా ధరించండి సిఐ బాబు

ప్రజా భూమి ఒంటిమిట్ట



ఒంటిమిట్ట కడప చెన్నై జాతీయ రహదారి పై ఒంటిమిట్ట సర్కిల్ ఇన్స్పెక్టర్ టి బాబు శనివారం నాడు వాహనాలు తనిఖీ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని సూచించారు ఫోర్ వీలర్ నడిపేవారు సీట్ బెల్టు తోపాటు రికార్డులు సక్రమంగా ఉంచుకోవాలని అతివేగం ప్రమాదకరమని అన్నారు ఆటో డ్రైవర్లు ప్రయాణికుల భద్రతను దృష్టిలో ఉంచుకొని వాహనాలు నడపాలని వాహనం నడిపేటప్పుడు మద్యం సేవించడం, సెల్ ఫోన్ మాట్లాడడం ఇలాంటి దుష్ప్రవర్తనలు ప్రమాదానికి కారణమవుతాయని సీఐ అన్నారు, రికార్డులు సక్రమంగా లేని వాహనాలకు జరిమానా ధించడం జరిగింది ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

## శ్రావణమాస ఉత్సవాలకు గండిక్షేత్రంలో భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తాం

### - టిడిపి మండల పరిశీలకుడు రఘునాథరెడ్డి



ప్రజాభూమి, వేంపల్లె

రాయలసీమ జిల్లాలలోనే ప్రసిద్ధి చెందిన గండిక్షేత్రంలో జరిగే శ్రావణమాస ఉత్సవాలలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని సౌకర్యాలు కల్పిస్తామని టిడిపి మండల పరిశీలకుడు రఘునాథరెడ్డి పేర్కొన్నారు. శనివారం ఆయన గండి దేవస్థానం మాజీ ఛైర్మన్ కల్లూరు వెంకటస్వామి, కన్వీనర్ రామముని రెడ్డి లతో కలిసి గండిక్షేత్రం లోని శ్రీ వీరాంజనేయ స్వామి వారిని దర్శించుకున్నారు. అనంతరం శ్రావణమాస ఉత్సవాల ఏర్పాట్లకు సంబంధించి ఆలయ అధికారులతో చర్చించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేయాలని వారికి సూచించారు. శ్రీ వీరాంజనేయ స్వామి వారిని దర్శించుకున్న వారిలో టిడిపి నాయకులు వీరభద్ర, సింగారెడ్డి శివకృష్ణా రెడ్డి, వేమకుమార్, దక్కా రమేష్, నంబూరి సుదర్శన్, దక్కా శ్రీనివాసులు ఉన్నారు.

## నీ అంతు చూస్తా... ఉమా శంకర్ రెడ్డికి బెదిరింపు కాల్

ప్రజాభూమి, పులివెందుల

నీ అంతు చూస్తా! అని రఘునాథరెడ్డి అనే వ్యక్తి తనను ఫోన్లో బెదిరించాడని వైయస్ వివేకానంద రెడ్డి హత్య కేసులో నిందితుడు ఉమా శంకర్ రెడ్డి శనివారం స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు సమాచారం. అనంతపురం జిల్లా తాడిపత్రి కి చెందిన రఘునాథరెడ్డి కుమారుని వివాహనిమిత్తం తనను ఎందుకు పిలవలేదని ఉమాశంకర్ రెడ్డి రఘునాథ్ రెడ్డి ని ప్రశ్నించడంతో ఇద్దరి మధ్య చరవాణిలో మాట మాట పెరగడంతో నీ అంతు చూస్తా అని రఘు నాథ రెడ్డి బెదిరించాడని, తనకు ప్రాణహాని ఉన్నట్లు ఉమాశంకర్ రెడ్డి ఫిర్యాదులో పేర్కొన్నట్లు సమాచారం.



## రైతులు సేంద్రియ ఎరువులపై ఆసక్తి చూపాలి

ప్రజాభూమి, పులివెందుల



ప్రస్తుత వ్యవసాయంలో రసాయన ఎరువుల పోవడం వల్ల భూసారం, సమతుల్యత తగ్గిపోతు న్నందున రైతులు సేంద్రియ ఎరువులపై ఆసక్తి చూపాలని పులివెందుల వ్యవసాయ కళాశాల ప్రొఫెసర్ శ్రీనివాసులు, కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త డాక్టర్ కె సాయి మహేశ్వరి లు రైతులకు తెలియజేశారు. సమగ్ర పోషక యాజమాన్యం పైన శిక్షణా కార్యక్రమం లో భాగంగా వానపాములు ఎరువు తయారి కేంద్రానికి ఊటుకూరు కృషి విజ్ఞాన కేంద్రంలో ఈ నెల 10 నుండి 24 వరకు 15 రోజుల పాటు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలకు సమగ్ర పోషక యాజమాన్యం పైన ధృవీకరణ విద్య ను మేనేజ్, హైదరాబాద్ , గుంటూరు సంస్థల సహకారం తో నిర్వహించడం జరుగుతుంది ఈ కార్యక్రమంలో 30 మంది ప్రాథమిక సహకార సంఘం ప్రతినిధులకు శిక్షణ కార్యక్రమంలో భాగంగా పులివెందుల పరిధిలోని చిన్న కొండారెడ్డి కాలనీలో జనం పాలెం చంద్ర నిర్వహిస్తున్న శ్రీ చెన్నకేశవ వానపాములు ఎరువు తయారీ కేంద్రాన్ని వారు సందర్శించారు.ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుత వ్యవసాయం లో రసాయన ఎరువుల పోవడం వల్ల భూసారం, సమతుల్యత తగ్గిపోతున్నందున రైతులు సేంద్రియ ఎరువులపై ఆసక్తి చూపాలని తెలియజేశారు. వివిధ రకాల సేంద్రియ ఎరువులను వానపాములు ఎరువు అనేది అధిక పోషక విలువలు కలిగి ఉండి పంట దిగుబడి,నాణ్యతను పెంచుతుందని తెలియ జేశారు. ముఖ్యంగా వానపాములు రైతులు, వాన పాములు ఎరువు పంట పొలాలలో జీవ నాగలిలా పనిచేస్తుందని వానపాములు తయారీ రైతులకు అందుబాటులో ఉన్న వ్యర్థపదార్థాలతోని పశు వుల పేడతో తయారు చేయడం వలన ఇది సులభంగా అందుబాటులో ఉంటుంది కాబట్టి రైతులు వానపాముల ఎరువు వినియోగం పెంచుకోవాలని సూచించారు.పాలెం చంద్ర గత 10 సంవత్సరాలుగా వానపాముల ఎరువు ఉత్పత్తి చేస్తున్నారని, 2019వ సంవత్సరం నుండి కృషి విజ్ఞాన కేంద్రం ద్వారా వానపాముల తయారీపై సాంకేతిక శిక్షణ మెలకువలు ఇతర నైపుణ్యా వృద్ధిని పెంపొందించు కొని వానపాములు ఎరువు ఉత్పత్తిని గణనీయం గా దాదాపు సంవత్సరానికి 300 టన్నులు చేస్తూ జిల్లాలోని 1000 మందికి పైగా రైతులకు ఎరువుని అందిస్తున్నారని ఇలానే యువ రైతులు వ్యవసా యంలో,ఇతర అనుబంధ రంగాలలో వ్యాపార అభివృద్ధిని చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతులు తదితరులు పాల్గొన్నారు.

## గండిక్షేత్రం ను త్వరలో పునః ప్రారంభం చేస్తాం - టిడిపి మండల పరిశీలకుడు రఘునాథ్ రెడ్డి

ప్రజాభూమి, చక్రాయపేట



గండిక్షేత్రం ఆలయ పనులు వేగవంతం చేసి శ్రీ వీరాంజనేయ స్వామి దేవాలయాన్ని పునః ప్రారంభించి భక్తులకు మూలమూర్తి దర్శనం భాగ్యం కల్పిస్తామని వేంపల్లె మండల టీడీపి పరిశీలకుడు రఘునాథరెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన శనివారం గండిక్షేత్రం కు చేరుకుని శ్రీ వీరాంజనేయ స్వామి వారిని దర్శించుకున్నారు. అనంతరం ఆలయ పనులను వేంపల్లి మండల టిడిపి కన్వీనర్ రామమునిరెడ్డి, గండి దేవస్థానం మాజీ చైర్మన్ కల్లూరు వెంకటస్వామి లతో కలిసి పరిశీలించారు. అనంతరం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ గండి శ్రీ వీరాంజనేయ స్వామి దేవాలయంపై కొంతమంది రాజకీయం చేస్తున్నారని ఆరోపించారు. ఆలయ నిర్మాణం పనులు చేయకుండా కూటమి ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందని కొంతమంది ఆరోపణలు చేయడం సరికాదన్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో గుడి నిర్మాణ పనులు జరుగుతుంటే కూడా మేము ఎక్కడ కూడా అడ్డు తగ్గలేదు. మీ చేతగాని తనం వల్లే గండి శ్రీ వీరాంజనేయ స్వామి పునర్నిర్మాణం మీ హయాంలో పూర్తి కాలేదని తెలిపారు. గుడి పూర్తి స్థాయిలో పునర్నిర్మాణం కావాలంటే పెండింగులో ఉన్న పనులు పూర్తి కావాలి, అవి పూర్తి అయ్యాక గుడి పునర్నిర్మాణం పూర్తి అవుతుందని అన్నారు. గుడి నిర్మాణం పూర్తి అయిన తర్వాత ఆలయ పద్ధతులు, ఆచారాలు, పూజలు తదితర పద్ధతులతో గుడి ఆలయాన్ని పునః ప్రారంభం చేయాలని సూచించారు. గుడి నిర్మాణం పూర్తి కాక ముందే ఆలయాన్ని పునః ప్రారంభం చేయాలని వైసీపీ నాయకులు అనుకోవడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. గండి ఆలయ పునర్నిర్మాణ పనులను పూర్తి చేసేందుకు పులివెందుల నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ బీటెక్ రవి అనేక సార్లు దేవాదాయ శాఖ మంత్రి ని కలిసి విన్నవించారని, దాని ప్రతిఫలంగానే ఈరోజు గుడి పునర్నిర్మాణ పనులు వేగంగా జరుగుతున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పసుపులేటి వీరభద్ర, సింగారెడ్డి శివకృష్ణా రెడ్డి, వేమకుమార్, హరికుమార్ రెడ్డి, సుదర్శన్, దక్కారమేష్, దక్కా శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# సమస్యలు పరిష్కరించకుంటే సమ్మెకు సిద్ధం

### -కార్మికుల కుటుంబాల్లో ఒకరి ఉద్యోగం ఇవ్వాలి -కార్మికుల దీక్షలో యూనియన్ కార్యదర్శి జగదీష్

ప్రజాభూమి, హిందూపురం టౌన్



పారిశుద్ధ్య కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని, లేని పక్షంలో సమ్మెకు సిద్ధం అవుతామని ఏపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిన్ ఫెడరేషన్ జగదీష్ పేర్కొన్నారు. కాంట్రాక్ట్ పారిశుద్ధ్య కార్మికులు స్థానిక మున్సిపల్ కార్యాలయం వద్ద చేపట్టిన నిరసన దీక్షలు శనివారం నాటికి 19వ రోజుకు చేరుకున్నాయి. దీక్షల సందర్భంగా యూనియన్ కార్యదర్శి జగదీష్ మాట్లాడుతూ, హిందూపురం మున్సిపాలిటీలో గత 35 సంవత్సరాలుగా పారిశుద్ధ్య కార్మికులు వారసత్వం మేరకు పారిశుద్ధ్య పనులు చేస్తూ పట్టణ సుందరీకరణకు సేవలందిస్తున్నారని తెలిపారు. ఎన్ని ప్రభుత్వాలు మారినా చట్టం ప్రకారం పర్మినెంట్ చేయాలని చట్టాలను ఉన్నప్పటికీ ఆ దిశగా చర్యలు తీసుకుని కార్మికులను పర్మిట్ చేయడం లేదని వాపోయారు. అలాగే సుప్రీంకోర్టు ఆదేశాల ప్రకారం కనీస వేతనాలను అన్ని రంగాల కార్మికులకు అమలు చేయాలని తీర్పులు ఉన్నప్పటికీ ఏ ప్రభుత్వం కనీస వేతనం అమలు చేయడం లేదని పేర్కొన్నారు. రిటైర్డ్ అయిన తర్వాత ఒక్క నయా పైసా కూడా ఇవ్వడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. అలాగే విధులు నిర్వహిస్తూ మృతి చెందిన కార్మికుల మట్టి ఖర్చులు కూడా ఇవ్వలేని దుస్థితిలో మున్సిపాలిటీలు ఉండడం దురదృష్టకరమని విచారణ వ్యక్తం చేశారు. చని పోయిన, రిటైర్డ్ అయిన తర్వాత కుటుంబ సభ్యులకు ఉద్యోగం కూడా ఇవ్వడం లేదని, ఉన్నంతకాలం వారితో వెట్టిచాకిరి చేయించు కోవడం, కార్మికులను బానిసలుగా చూడడం తప్ప కార్మిక సేవలను గుర్తించడం లేదని పేర్కొన్నారు. 20 నుండి 25 సంవత్సరాలుగా మున్సిపాలిటీ ప్రజలకు సేవ చేసినప్పటికీ ఇటీవల మున్సిపాలిటీలలో పనిచేస్తూ మృతి చెందిన కార్మికుల స్థానాల్లో వారి కుటుంబ సభ్యులకు ఉద్యోగం ఇవ్వాలని, ఆ కుటుంబం ఆదుకునేందుకు ఎక్స్గ్రేషియా రూ. 7 లక్షలు ఇవ్వాలని, అన్ని ప్రభుత్వ శాఖలలో మాదిరిగానే మున్సిపాలిటీలలో పనిచేస్తున్న కార్మికులందరికీ 62 సంవత్సరాల పదవీ విరమణ వయస్సు పెంచాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ సౌకర్యాలను కల్పించాలని, దహన సంస్కారాలకు రూ.20 వేలు ఇవ్వాలని, సంక్షేమ పథకాలు అమలు చేయాలని, రిస్క్ అలవెన్స్, టి. ఎ. డి. ఏ లు చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్మికులు విధులు నిర్వహించాలంటే వారికి పనిముట్లు చాలా ముఖ్యమన్నారు. అలాంటి పనిముట్లను ఇవ్వడంలో నిర్లక్ష్యంగా వ్యవహరించడం తగదన్నారు. వెంటనే కార్మికులకు ఇవ్వాల్సిన పనిముట్లు, ఏకరూప దుస్తులు, చెప్పులు, కొబ్బరినూనె వెంటనే ఇవ్వాలన్నారు. వీటితో పాటు దీర్ఘకాలికంగా ఎదుర్కొంటున్న సమస్యలన్నింటినీ పరిష్కరించాలన్నారు. లేనిపక్షంలో ఏ క్షణంలోనైనా తాము విధులను బహిష్కరించి మెరుపు సమ్మెలోకి వెళ్తామన్నారు. దీక్షల్లో ఏపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిన్ ఫెడరేషన్ అధ్యక్షులు మల్లికార్జున, కోశాధికారి ఆనంద్, నాయకులు రామచంద్ర, బాబయ్య, మూర్తి, శంకర, చంద్రశేఖర్, కుమార్, బాలాజీ, చంద్ర, మూర్తి, కవితమ్మ, గంగరత్నమ్మ, శోభమ్మ, ఓబులమ్మతో పాటు కార్మికులు పాల్గొన్నారు.

## ఈనెల 15 నుంచి శ్రీ బ్రహ్మర్షి ఆశ్రమంలో లక్ష్మీ కుబేర యజ్ఞం




ప్రజాభూమి, రామచంద్రపురం

తిరుపతి జిల్లా రామచంద్రాపురం మండలం సి రామాపురం దగ్గర ఉన్న శ్రీ బ్రహ్మశ్రీ గురుజీ ఆశ్రమ ఆవరణంలో ఈనెల 15వ తేదీ నుండి 22వ తేదీ వరకు ఎనిమిది రోజులపాటు మహారాష్ట్రకు చెందిన ఏలూర ఆశ్రమం కు చెందిన జగద్గురు స్వామి శాంతి గిరిజీ మహారాజీ శ్రీ ఆధ్వర్యంలో లక్ష్మీ కుబేర యజ్ఞం 108 కుండీలలో యజ్ఞం జరుగుతాయని స్వామి శిష్యుడు రామనాధ్ మహారాజ్ స్వామి తెలిపారు. శనివారం లక్ష్మీ కుబేర యజ్ఞం ఆహ్వాన పత్రికలను విడుదల చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ఈయజ్ఞంలో పాల్గొంటే ధనప్రాప్తి, సంతాన ప్రాప్తి, కుటుంబ సమస్యలు నివారణ అవుతాయని స్వామి శిష్యుడు రామానంద్ మహారాజ్ స్వామి తెలిపారు. కావున తిరుపతి పరిసర ప్రాంతాల నుండి భక్తులు వచ్చి లక్ష్మీ కుబేర యజ్ఞంలో పాల్గొనవచ్చు అని తెలిపారు.



## శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి ఆలయంలో పుష్పయాగం



ప్రజాభూమి, రామచంద్రపురం

అప్పలాయగుంట శ్రీ ప్రసన్న వేంకటేశ్వర స్వామి వారి ఆలయంలో పుష్పయాగం శాస్త్రోక్తంగా నిర్వహించారు. తిరుమల తిరుపతి దేవస్థానం అనుబంధ ఆలయమైన అప్పలాయగుంట్ల వెలసిన సిరి ప్రసన్న వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో పుష్పయాగం వైభవంగా నిర్వహించారు టిటిడి అధికారులు. ఉదయం 11.00 నుండి 12.00 గంటల వరకు స్వామి, అమ్మవార్ల ఉత్సవర్లకు స్నపనతిరుమంజనం నిర్వహించారు. అనంతరం మధ్యాహ్నం 2.00 నుంచి సాయంత్రం 5 గంటల వరకు శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ ప్రసన్న వేంకటేశ్వరస్వామివారికి పలు రకాల పుష్పాలతో అభిషేకం నిర్వహించారు. ఆలయంలో జూన్ 07 నుండి 15వ తేదీ వరకు వరకు వార్షిక బ్రహ్మోత్సవాలు జరిగాయి. ఈ ఉత్సవాల్లో గానీ, నిత్యకైంకర్యాల్లో గానీ అర్చక పరిచారకుల వల్ల, అధికార అనధికారుల వల్ల, భక్తుల వల్ల తెలిసీ తెలియక ఏవైనా లోపాలు జరిగి ఉంటే వాటికి ప్రాయశ్చిత్తంగా పుష్పయాగం నిర్వహించడం ఆనవాయితీగా వస్తోందని అర్చకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఈవో హరీంద్రనాథ్, ఏఈవో దేవరాజులు, ఆలయ అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.



## బాబు షూరిటీ మోసం గ్యారంటీ.. కార్యకర్తల సభలో వైసిపి ఇన్చార్జి అన్నా రాంబాబు..

ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురం పట్టణంలోని బి కన్వెన్షన్ హాల్ నందు మార్కాపురం నియోజకవర్గ స్థాయి కార్యకర్తల సమావేశం మాజీ ఎమ్మెల్యే అన్నా వెంకట రాంబాబు అధ్యక్షతన నిర్వహించారు. సమావేశానికి జిల్లా అధ్యక్షుడు, దర్శి ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి జడ్పీ చైర్ పర్సన్ వెంకాయమ్మ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. నెల్లూరు ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్యే జంకె వెంకటరెడ్డి, పలువురు జిల్లా ముఖ్య నేతలు, ఎంపీపీలు జెడ్పిటిసిలు ఎంపీటీసీలు మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్లు, కౌన్సిలర్లు కో ఆప్షన్ మెంబర్లు, కార్యకర్తలు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## చంద్రగిరి లో సమీకృత బాలికల హాస్టల్ లో దయనీయమైన దుస్థితి.

ప్రజాభూమి,చంద్రగిరి:



చంద్రగిరి సమీకృత బాలికల వసతి గృహంలో విద్యార్థునులకు నాణ్యతలేని ఆహారం అందిస్తున్నారని తెలుసుకున్న తిరుపతి రూరల్ టిడిపి నాయకులు నవీన్ రాజు, బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు తురక అమర్నాథ్ శనివారం ఉదయం హాస్టల్ ను సందర్శించారు.హాస్టల్లో పలు అంశాలు వెలుగులోకి వచ్చాయి.ఒక లీటరు పాలు ను 140 మంది హాస్టల్ విద్యార్థులు అందరకి నీళు కలిపి ఇస్తున్న వైనం.మెను ప్రకారం ఫుడ్ పెట్టకుండా పూర్తిగా నిర్లక్ష్యం, హాస్టల్ లో పూర్తిగా నీరు లేక విద్యార్థునులు ఇబ్బంది పడుతున్నారు. బాత్రూమ్ లో పరిశుభ్రంగా లేకపోవడంతో విద్యార్థినులు ముక్కులు మూసుకుని గడపాల్సిన పరిస్థితి నెలకొంది.వసతి గృహంలో విద్యార్థునులచే అన్ని పనులు చేయిస్తున్నా వార్డెన్.నీటి సమస్యతో వారం రోజులుగా ఇబ్బందులు పడుతున్న విద్యార్థినులు.వసతి గృహంలో అపరిశుభ్రత, దుర్వాసన వెదజల్లుతున్నా పట్టించుకోని అధికారులు. బయట ఎవరికైనా చెప్తే ఏమైనా చేస్తారా అని భయపడుతున్న విద్యార్థినీలు. గతంలో ఇదే వసతి గృహంలో సమస్యలపై పలు హాస్టల్ వద్ద నిరసన చేపట్టిన విద్యార్థినిలు.ఇలాంటి పరిస్థితులు గమనించిన టిడిపి నాయకులు నవీన్ రాజు స్థానిక ఎంపీడీవోకు సమాచారం అందించగా స్పందించిన ఎంపీడీవో హాస్టల్ ను సందర్శించి అక్కడ పరిస్థితులను తెలుసుకున్నారు. రెండు రోజుల్లో సమస్యలను పరిష్కరిస్తామని ఎంపీడీవో శేఖర్ తెలిపారు.

## విద్యుత్ సబ్ స్టేషన్ లు పెంచండిఃమంత్రిగొట్టిపాటికి ఎమ్మెల్యే లువినతి..!



ప్రజాభూమి, చంద్రగిరి/తిరుపతి:

పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా తిరుపతిలో నూతనంగా పది విద్యుత్ సబ్ స్టేషన్లు ఏర్పాటు చేయాలని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ ను ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు శనివారం ఉదయం కోరారు. ఉమ్మడి చిత్తూరు జిల్లా పర్యటనలో భాగంగా తిరుపతికి వచ్చిన విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటికి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు వినతి పత్రం ఇచ్చారు. జనభా పెరుగుదలతో విద్యుత్ వినయోగం పెరిగిందని భవిష్యత్ అవసరాల దృష్ట్యా విద్యుత్ సరఫరా మెరుగుదలకు 33 / 11 కేవి సబ్ స్టేషన్లను ఏర్పాటు చేయాలని ఆ వినతి పత్రంలో ఎమ్మెల్యే కోరారు. మహిళా యూనివర్సిటీ, ఆర్సీ రోడ్డు, కొరమేణుగుంట, తుడా టవర్స్ వద్ద తక్షిణం సబ్ స్టేషన్లు ఏర్పాటుకు మంత్రి అంగీకరించారు. అలాగే బైరాగిపట్టెడ,జీవకోన, రామచంద్రపుష్కరిణి, శెట్టిపల్లి, కపిలతీర్థం, అర్బన్ తహశిల్దార్ కార్యాలయ సమీపంలో కూడా సబ్ స్టేషన్లు ఏర్పాటు చేయాలని కోరగా త్వరలోనే వీటి నిర్మాణానికి ఏపిఈఆర్సీ అనుమతి ఇస్తుందని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు,చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని, మంత్రి స్పష్టం చేశారు.

## చెవిరెడ్డి మోహిత్ రెడ్డికి పార్టీ నేతల కృతజ్ఞతలు..!

ప్రజా భూమి ,చంద్రగిరి:



ఉమ్మడి చిత్తూరు జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అనుబంధ విభాగాల్లో పదవులు పొందిన చంద్రగిరి నియోజక వర్గం నేతలు తమకు సిఫార్సు చేసిన పార్టీ ఇన్ చార్జి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డిని శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. తమకు పదవులు రావడానికి సిఫార్సు చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఇప్పటి వరకు సామాన్య కార్యకర్తగా పనిచేసిన తమకు జిల్లా పార్టీలో అవకాశం కల్పించినందున బాధ్యతతో పనిచేస్తామన్నారు. పల్లెల్లో పార్టీ బలోపేతానికి అహర్నిశలు శ్రమించి పనిచేస్తామన్నారు. పార్టీ కార్యక్రమాలను జనంలోకి తీసుకువెళ్లి ప్రభుత్వ వ్యతిరేఖ విధానాలను ఎండగట్టడానికి సిద్ధంగా వున్నామని చెప్పారు. అనంతరం చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి మాట్లాడుతూ ప్రతిపక్షంలో బాగా పనిచేసినపుడే నాయకత్వ లక్షణాలు బయటపడతాయని, భవిష్యత్తులో రాజకీయంగా ఎదగడానికి అవకాశం కలుగుతుందన్నారు. జగనన్న సైనికులుగా పనిచేసే అవకాశం కలిగినందుకు అందరూ గర్వించాలని, కూటమి పార్టీలన్నీ జతకట్టినా సరే వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని ఏమీ చేయలేరన్న విషయం ప్రజలకు తెలిసేలా పోరాడాలన్నారు. ఈ కార్యక్రమంలో తిరుపతి రూరల్, ఎర్రావారి పాళెం మండలాలకు చెందిన పార్టీ నేతలు పాల్గొన్నారు.

## శ్రీవల్లి దేవసేన సుబ్రహ్మణ్య స్వామి ఆడికృత్తిక బ్రహ్మోత్సవాలు ఘనంగా నిర్వహించాలి: ఎమ్మెల్యే పులివర్తి నాని.!

**- బ్రహ్మోత్సవాలు విజయవంతం కావడానికి మీ అందరి సహకారం ముఖ్యం: ఎమ్మెల్యే..**

**-వచ్చే భక్తులకు త్రాగునీరు, అన్నదాన కార్యక్రమాలు, దర్శన ఏర్పాట్లను లోటు లేకుండా చేయాలని అధికారులను ఆదేశించిన ఎమ్మెల్యే ..**

ప్రజా భూమి, చంద్రగిరి:



ఎమ్మెల్యే పులివర్తి నాని మాట్లాడుతూ ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత సొంత మండలంలో వెలసిన శ్రీవల్లి దేవసేన సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయంలో నిర్వహించినున్న ఆడికృత్తిక బ్రహ్మోత్సవాలు ఘనంగా జరిపించాలని అంతేకాకుండా ఇది దైవకార్యం కావడంతో పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్కరు సహకరించాలని ఎమ్మెల్యేతెలిపారు. ఆడికృతిక బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై వివిధ శాఖల అధికారులతో మాట్లాడి పలు సూచనలు సలహాలు స్వీకరించినఎమ్మెల్యే.వచ్చే భక్తులకు తాగునీరు, అన్నప్రసాదం సౌకర్యం కల్పించాలి.ఆలయం పరిసరాల చుట్టూ శానిటేషన్ చేయించాలి, ప్రత్యేకంగా వైద్య శిబిరం ఏర్పాటు చేయాలి , పోలీసు యంత్రాంగం ఆలయం వద్ద ఎలాంటి అవాంఛనీయమైన సంఘటనలు చోటుచేసుకుపోకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే తెలిపారు. పార్టీలకు అతీతంగా ఆడుకృతిక ఉత్సవాలనువిజయవంతం చేయాలని ఉత్సవ కమిటీ సభ్యులకు, మండల స్థాయి అధికారులకు తెలిపిన ఎమ్మెల్యే.ఈ కార్యక్రమంలో అధికారులు, ఇతర శాఖలకు చెందిన అధికారులు, ప్రజా ప్రతినిధులు, స్థానికులు, తదితరులు పాల్గొన్నారు.

## వీరభద్రాలయాన్ని సందర్శించిన తెలంగాణ ఎమ్మెల్సీ వాణిదేవి

### ఎమ్మెల్సీ కి స్వాగతం పలికిన ఆలయ చైర్మన్ రమానందన్.

ప్రజా భూమి, లేపాక్షి



శిల్పకళారామంగా ప్రసిద్ధిగాంచిన లేపాక్షి వీరభద్రాలయాన్ని దివంగత మాజీ ప్రధాని పీవీ నరసింహారావు కుమార్తె, తెలంగాణ ఎమ్మెల్సీ వాణిదేవి శనివారం లేపాక్షి ఆలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ చోళ సముద్రం కరణం రమానందన్ ఆధ్వర్యంలో ఆలయ ప్రధాన అర్చకులు లక్ష్మీనరసింహ శర్మ, శ్రీనివాస్ కుమారులు పూర్ణకుంభ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆలయంలోని శాసనాలు, కూర్మ గిరి విశేషాలను తెలుసుకున్నారు, ఆలయంలో ఎక్కడా పునాదులు లేకపోవడం గమనించిన ఎమ్మెల్సీ వాణిదేవి ఆశ్చర్యం వ్యక్తం చేశారు. చవితి వినాయకుడు, ఏడు పడగల నాగేంద్రుల చరిత్రను ఆ మూల గ్రంథ తెలుసుకున్నారు. అసంపూర్తి కళ్యాణమంటపంలోని శివపార్వతుల వివాహ ఘట్టాన్ని, అసంపూర్తిగా కళ్యాణమంటపం ఎందుకు మిగిలిందో వివరంగా అడిగి తెలుసుకున్నారు. లతా మంటపంలోని లేపాక్షి డిజైన్లను పరిశీలించారు. సీతమ్మ పాదం విశేషాలను అడిగి తెలుసుకున్నారు. నాట్య మంటపంలోని శిల్పాలు, తైల వర్ణ చిత్రాల చరిత్రను తెలుసుకుని ఆశ్చర్యం వ్యక్తం చేశారు. వేలాడే స్తంభం, వటపత్ర సాయి కృష్ణ చరిత్రను విన్నారు. గర్భాలయంలో పై కప్పుకు వేసిన వీరభద్ర స్వామి చరిత్రను తెలుసుకున్నారు. అనంతరం దుర్గాదేవి, వీరభద్ర స్వాములకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ ఆధ్వర్యంలో ఎమ్మెల్సీకి ఆలయ మర్యాదలతో ఘనంగా సత్కరించారు. అనంతరం ఏకశిలా నంది విగ్రహాన్ని చూసి ఆశ్చర్యం వ్యక్తం చేశారు.

## ఉపాధి కల్పించి వలసలు నివారించండి..!

**- కేంద్ర భారీ పరిశ్రమల, ఉక్కు సహాయ శాఖ మంత్రి భూపతిరాజు శ్రీనివాస్ వర్మ కు జన విజ్ఞాన వేదిక రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ హరిప్రసాద్ యాదవ్ వినతి**

ప్రజాభూమి, గుంతకల్లు ప్రతినిధి:



కరువుకు నిలయంగా పేరొందిన అనంతపురం జిల్లాలో ఉపాధి అవకాశాలు మెరుగుపరిచి వలసలను నివారించాలని కేంద్ర భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రికి స్థానిక జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ హరిప్రసాద్ విన్నవించారు. ఈ మేరకు శనివారం గుంతకల్లు పట్టణంలోని నామాల సెట్ ఫంక్షన్ హాల్ లో జరిగిన ఓ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రికి ఆయన జన విజ్ఞాన వేదిక నాయకులతో కలిసి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా హరిప్రసాద్ యాదవ్ మాట్లాడుతూ వెనుకబడ్డ అనంతపురము జిల్లాలో ఎన్నో వనరులున్నప్పటికీ ఉపయోగించుకోక పోవడం వల్లనే నేడు కరువుకు నిలయంగా మారిందని విచారం వ్యక్తం చేశారు. దక్షిణ భారత దేశం లోనే అతి పెద్ద రైల్వే డివిజన్ గా గుంతకల్లు ఉన్నప్పటికీ స్థానికంగా పరిశ్రమలు నెలకొల్పక పోవడంతో ఉపాది లేక అనేకమంది విద్యావంతులు నిరుద్యోగులుగా మారి వలసలు వెళుతున్నారన్నారు. ఆసియా ఖండంలో రెండవ స్పిన్నింగ్ మిల్లును గుంతకల్లుల 1951లో నెలకొల్పారన్నారు. అనేక రాజకీయం,సామాజిక కారణాల వల్ల 1991 లో స్పిన్నింగ్ మిల్లు మూతపడటం.. 40 సంవత్సరాలు పాటు కొనసాగిన మిల్లు ఒక్కసారిగా మూతపడి నేటికీ 34 ఏళ్ల అవుతున్నా వారి కుటుంబాలకు నేటికీ జీవనోపాధి ఆధారం లేక ఇతర రాష్ట్రాలకు వలసలు వెళుతున్నారన్నారు.నేటివరకు ప్రత్యామ్నాయంగా ప్రభుత్వాలు, పారిశ్రామిక వేత్తలు పరిశ్రమలు నెలకొల్పలేక పోయారన్నారు. అన్ని రవాణా సౌకర్యాలు ఉన్నా పరిశ్రమలు నెలకొల్పలేక పోతున్నారని మంత్రి దృష్టికి తెచ్చారు. ఇప్పటికైనా ప్రభుత్వం ఈ విషయమై పరిశ్రమలు నెలకోల్పి, అందరికి ఉపాది కల్పించి, న్యాయం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర జిల్లా నాయకులు కళాశాల ప్రిన్సిపల్ గంగాధర్, డాక్టర్ ప్రభాకర్, ఎలక్ట్రికల్ చంద్రశేఖర్,మిమిక్రీ కళాకారుడు లింగమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## ధర్మవరం కళాకారిణి కు ఘన సన్మానం

ప్రజా భూమి ధర్మవరం ప్రతినిధి



శ్రీ సత్యసాయి జిల్లా ధర్మవరం పట్టణానికి చెందిన కళాకారిణి, రచయితగా అభివృద్ధి పథంలో ముందుకు వెళుతూ గిన్నిస్ బుక్ హోల్డర్ గా ఉన్న సోమిశెట్టి సరళ మరో సత్కారమును కైవసం చేసుకున్నారు.ఈ సందర్భంగా తెనాలి లోని ఆర్ ఎల్ పేటలో గల కళ్యాణ మండపంలో పద్మశాలి ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆంధ్రప్రదేశ్ వారు నిర్వహించిన నాలుగవ వార్షికోత్సవ వేడుకలకు సోమిశెట్టి సరళ ను ప్రత్యేక ఆహ్వానితులుగా పిలిచారు. రాష్ట్రంలో పదోన్నతి పొందిన, అవార్డులు స్వీకరించిన,పదవీ విరమణ చెందిన, నూతనంగా ఉద్యోగం పొందిన పద్మశాలి ఉద్యోగులకు అభినందన సత్కారంలో భాగంగా ధర్మవరం కళాకారిణి సోమిశెట్టి సరళను ఘనంగా సత్కరించడం జిల్లాకే మంచి గుర్తింపు తెచ్చింది. ఈ సందర్భంగా పద్మశాలి ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ నిర్వాహకులు మాట్లాడుతూ, సోమిశెట్టి సరళ కళాకారిణిగా, రచయితగా ఎంతో కృషి చేసిందని, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలలో ఆమె మంచి గుర్తింపు పొంది,ఎన్నో సత్కారాలు పొందడం నిజంగా గర్వించదగ్గ విషయమని వారు తెలిపారు. ఇటువంటి వారిని మా తెనాలి తరపున సత్కరించడం మాకెంతో సంతోషంగా ఉందని తెలిపారు. సోమిశెట్టి సరళ గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ సాధించడం, జానపద గీతాలు, ఇతరత్రా నాట్య ప్రదర్శనలు చేయడంలో ఆమెకు ఆమె సాటి అని తెలిపారు. తదుపరి పివిడబ్ల్యుఏ అధ్యక్షులు శివరామకృష్ణ, అడిషనల్ కమిషనర్ ఐటీ శాఖ హైదరాబాద్ కోటేశ్వరి, రాయలసీమ యూనివర్సిటీ కర్నూల్ వైశాన్సులర్ వెంకట బసవరావు, ఆంధ్రప్రదేశ్ సచివాలయం ఆర్థిక శాఖ డిప్యూటీ కార్యదర్శి రామతీర్థ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పద్మశాలి సంఘం కన్వీనర్ నాగేశ్వరరావు, భూగర్భ జల వనరుల శాఖ డిప్యూటీ డైరెక్టర్ విద్యాసాగర్ విజయవాడ వారి చేతుల మీదుగా ఘనంగా సోమిశెట్టి సరళను సత్కరిస్తూ జ్ఞాపికను అందజేశారు.ఈ సందర్భంగా ధర్మవరం కళాకారులు సోమిశెట్టి సరళకు శుభాకాంక్షలు కూడా తెలియజేశారు.

## కంప్యూటర్ ల్యాబును ప్రారంభించిన రైల్వే బోర్డు అడిషనల్ నెంబర్ విజయ్ ప్రతాప్ సింగ్

ప్రజాభూమి, గుంతకల్లు ప్రతినిధి (గుత్తి):



గుంతకల్లు నియోజకవర్గం, గుత్తి పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో శనివారం రైల్వే బోర్డు అడిషనల్ మెంబర్ (ట్రాక్షన్) విజయ్ ప్రతాప్ సింగ్ కంప్యూటర్ ల్యాబ్ ప్రారంభించారు. ఈకార్యక్రమానికి అతిథులుగా గుంతకల్లు రైల్వే డి.ఆర్.ఎం చంద్రశేఖర్ గుప్త, గుత్తి లోకో డీజిల్ షెడ్ సీనియర్ డి. ఎం.ఈ. ప్రమోద్, రైల్వేతో అనుసంధానం అయిన వెబ్ టెక్ కంపెనీ ప్రతినిధి రంజిత్ షా హాజరయ్యారు.ఈ సందర్భంగా రైల్వే బోర్డు మెంబర్ విజయ్ ప్రతాప్ సింగ్ దాదాపుగా 50 కంప్యూటర్లు విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా గుత్తి రైల్వే జంక్షన్ అభివృద్ధి కమిటీ మెంబర్, గుత్తికోట సంరక్షణ సమితి అధ్యక్షుడు విజయభాస్కర్ చౌదరి, సమితి సభ్యులు హైస్కూల్ విద్యార్థులకు కంప్యూటర్లను అందించినందుకు అధికారులకు, వారితో అనుసంధానం అయిన కంపెనీ ప్రతినిధులకు అభినందనలు తెలిపారు. విజయభాస్కర్ మాట్లాడుతూ గుత్తి జంక్షన్, గుత్తి కోట రైల్వే స్టేషన్ అభివృద్ధి పనులు వేగ వంతం చేయాలని, గుత్తి కోట అభివృద్ధికి కూడా సహాయ సహకారాలు అందించాలని, కోట పై వరకు విద్యుత్ దీపాలతో ఒక ప్రాజెక్ట్ ను చేపట్టాలని కోరారు.

ఈ కార్యక్రమంలో స్కూల్ హెడ్ మాస్టర్ సుంకన్న, సమితి గౌరవసలహాదారు, సీనియర్ సిటిజెన్ సూర్య నారాయణ రెడ్డి, సమితి ఉపాధ్యక్షులు సుధాకర్ నాయుడు, యువజన సమితి కన్వీనర్ హెచ్. ఎం. జిలాన్, సలహాదారులు కొలిమి నిజాం, సభ్యులు బాలకృష్ణ, సోషల్ మీడియా కన్వీనర్ శివ పాల్గొన్నారు.

## కార్యకర్తలు, నాయకులే పార్టీకి మూల స్తంభాలు

### మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి

ప్రజా భూమి ధర్మవరం ప్రతినిధి



వైఎస్ఆర్సిపి పార్టీకి కార్యకర్తలు నాయకులే మూల స్తంభాలు అని మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి తెలిపారు.ఈ సందర్భంగా కేతిరెడ్డి స్వగృహంలో ఇటీవల వైఎస్సార్సీపీ మున్సిపల్ విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఎంపికైన చందమూరి నారాయణరెడ్డి కు, 37వ వార్డు ప్రజలు కార్యకర్తలు, పట్టణంలోని కౌన్సిలర్లు, సీనియర్ జూనియర్ నాయకులు కలిసి హర్షం వ్యక్తం చేస్తూ,ఇంతటి పదవిని నాకు అప్పగించిన మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డికి మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలను తెలుపుతూ గజమాలతో ఘనంగా సత్కరించారు. చందమూరి నారాయణరెడ్డి మాట్లాడుతూ, వైఎస్ఆర్సిపి ఆవిర్భావము నుండి తాను కార్యకర్తగా మున్సిపల్ వైస్ చైర్మన్ గా మున్సిపల్ కౌన్సిలర్ గా ధర్మవరం ప్రజలకు సమస్యలపై పోరాటాలు ఎన్నో విజయాలను సాధించడం జరిగిందని తెలిపారు. రాష్ట్రస్థాయి పదవి ఇచ్చి ప్రోత్సహించినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ మున్సిపల్ విభాగం అభివృద్ధికి,పార్టీ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తానని తెలిపారు. రానున్న మున్సిపల్ ఎన్నికల్లో పార్టీ జెండాను ఎగురవేస్తానని తెలిపారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ, నాయకులు, కార్యకర్తలు ఎవ్వరు [illegible] నిరుత్సాహపడరాదని, ప్రజలు మన వెంట ఉన్నారని వారు ధైర్యం చెప్పారు. ప్రజా సేవయే పరమావిధిగా ప్రతి ఒక్కరూ కష్టపడి పని చేయాలని వారు పిలుపునిచ్చారు. అనంతరం ఒకరినొకరు స్వీట్లు పంపిణీ చేసుకొని మరోసారి చ%శీ%దమూరి నారాయణరెడ్డి కి హర్షమును వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు బాల్ రెడ్డి,జిల్లా ఉపాధ్యక్షులు మాసపల్లి సాయికుమార్,రంగస్వామి,బాలం గోపాల్,కత్తే పెద్దన్న, రాజారెడ్డి,భాస్కర్ రెడ్డి,శివారెడ్డి,మిద్దె మల్లికార్జున, రామలింగ గౌడ్ చిన్న నారాయణరెడ్డి బాల నరసింహులు, కడవల ఈశ్వర్, బొమ్మన,మద్దిలేటి, జింక కంబగిరి, చెన్న ప్రసాద్, లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రారంభమైన ఏడు శనివారాల వ్రతం: ఆలయ కమిటీ

ప్రజా భూమి ధర్మవరం ప్రతినిధి

ధర్మవరం పట్టణంలోని శ్రీనివాస నగర్ లో వెలసిన శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఏడు శనివారాల వ్రతములు ప్రారంభమయ్యాయి.ఈ సందర్భంగా 30 మంది మహిళలచే ఈ వ్రతమును నిర్వహించినట్లు అర్చకులు రాజేష్ ఆచార్యులు తెలిపారు. అనంతరం ఆలయ కమిటీ ధర్మకర్తలు చెన్నం శెట్టి జగదీష్ ప్రసాద్, జింకా రాజేంద్రప్రసాద్, చెన్నం శెట్టి శ్రీనివాసులు చెన్నం శెట్టి రమేష్ లు వ్రతమునకు కావలసిన అన్ని ఏర్పాట్లను పూర్తి చేశారు.అనంతరం వారు మాట్లాడుతూ,ప్రతి సంవత్సరం ఇటువంటి కార్యక్రమాలను తాము నిర్వహిస్తున్నామని తెలిపారు. అర్చకులు వెంకటేశ్వర స్వామి వారిని వివిధ పూలమాలలతో పట్టు వస్త్రాలతో తులసి ఆకులతో అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించిన వైనం భక్తాదులను విశేషంగా ఆకట్టుకుంది.30 మంది మహిళలు వెంకటేశ్వర స్వామి చిత్రపటాన్ని ముందు పెట్టి సాంప్రదాయ పద్ధతిలో సామూహికంగా ఈ వ్రతములను నిర్వహింపజేశారు. ఇటువంటి వ్రతాలను ఆలయంలో చేపట్టడం పట్ల భక్తాదులు తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు.



Printed and Published and owned by A.RAMAMOHANREDDY,Printed at Mohaneeswar Publications, D.No. 59-2-1,Ashoknagar 1st lane.Mogalrajpuram,Vijayawada-520008,Krishna district, Andhra Pradesh and Published from D.NO. 59-2-1,Ashoknagar1st lane,Mogalrajpuram,Vijayawada-520008,Krishna district, Andhra Pradesh, Editor :A.RAMAMOHANREDDY, RNI NO. APTEL/2011/41440, Phone No. Cell : 9502116677